

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 16, ఆగష్టు 2025 | 16 పేజీలు




# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



2వ పేజీలో...

- సంక్షేమ పథకాలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నాం
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందజేస్తున్నాం
- రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ దర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- అట్టహాసంగా హన్మకొండలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో

రాష్ట్రంలో రైతాంగ సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తూ ,బడుగు బలహీన వర్గా అభివృద్ధి ధ్యేయంగా నూతన పథకాలు అమలు చేసి వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ దర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ దర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యతిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి : పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మైదానంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు.



## విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తున్నాం రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్

16వ పేజీలో...



## రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : ప్రజలు ఇచ్చిన శక్తి, సామర్థ్యాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు.. విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తున్నామని రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.



## బస్సు.. లారీ ఢీ...

20 మందికి తీవ్ర గాయాలు .. సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సి రెడ్డి

8వ పేజీలో...

# రైతాంగ సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి

సంక్షేమ పథకాలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నాం

నూతన ఉద్యోగాలు, కొత్త రేషన్ కార్డులు ,సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందజేస్తున్నాం

రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

అట్టహాసంగా హన్మకొండలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ప్రభాతవార్త, హన్మకొండ బ్యూరో**

రాష్ట్రంలో రైతాంగ సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తూ ,బడుగు బలహీన వర్గా అభివృద్ధి ధ్యేయంగా నూతన పథకాలు అమలు చేసి వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం పోలీస్ పరేడ్ మైదానంలో గురువారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి పుర ప్రముఖులను, స్వాతంత్ర్య సమరయోధులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశం సాపత్రాలు అందించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి తిలకించి వివరాలను తెలుసుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహూతుల మన్ననలు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బలహీన వర్గాలు, రైతాంగ ఉద్యోగుల విద్యార్థుల, మహిళల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం.

**రేషన్ కార్డు...**

ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా...భావోద్వేగం. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాల్లా వెంటాడుతున్నా... రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించాం. "ఇందిరమ్మ రైతు భరోసా" కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. పరిమితులు లేకుండా ప్రతి రైతుకు ఈ పథకం కింద సాయం చేశాం. జూన్ 16న ప్రారంభించి కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల, 11 వేల, 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించాం. 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశాం.తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. అవన్నీ శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. దీనికి రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నాం. గ్రీన్ ఛానెల్ లో నిధులు విడుదల చేస్తున్నాం. ఒక్క ఏడాదిలో నాలుగు లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయబోతున్నాం. స్థానిక సంస్థల్లో...విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూప్ 1 లో 15, గ్రూప్2 లో 18, గ్రూప్ 3 లో 26 కులాలను చేర్చాం. ఆరోగ్య శ్రీ కాంగ్రెస్ బ్రాండ్ స్కీం. మసకబారిన ఈ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశాం.ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద



ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు ఆదా అయ్యింది. ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు సమకూర్చింది.యువతను రక్షించుకుంటేనే తెలంగాణకు భవిత. యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించాం. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నాం. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోం. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే... శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుంది. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ 2047 ఉంటుంది. ఇది కేవలం ప్రణాళిక కాదు.. ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పం. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీసు కమీషనర్, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## వరంగల్ కోటపై ఘనంగా
# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ జెండాను ఎగురవేసిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార,

పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు

**వరంగల్ బ్యూరో,15 ఆగస్టు, ప్రభాత వార్త :**

వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మైదానంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్క రించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వా రాజు సారయ్య, శాసనసభ్యులు కె ఆర్ నాగరాజ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్ లతో కలిసి స్వాతంత్ర సమర యోధులను సన్మానించారు. ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థుల చే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరిం పజేశాయి. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలియజేస్తూ ఏర్పాటుచేసిన స్టాల్స్ లను మంత్రి సందర్శించారు. ఈ వేడుకల్లో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శాసన సభ్యులు కె ఆర్ నాగరాజ్, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వైసిపి శుభం, డిఆర్ ఓ విజయలక్ష్మి స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది స్వాతంత్ర సమరయోధులు ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.





## జర్నలిస్టుల సంక్షేమమే
# టీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం..

జర్నలిస్టు మరణిస్తే 5 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి

జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహిస్తాం

రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్

జిల్లా కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

**భూపాలపల్లి రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లక్ష్యమని, జర్నలిస్టు మరణిస్తే 5 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, హక్కులను సాధన కోసం పోరాటాలను ఉధృతం చేస్తామని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. శుక్ర వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జర్నలిస్టుకు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని, జర్నలిస్టు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబానికి మీడియా అకాడమీ నుండి కేవలం లక్ష రూపాయలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని, ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతిచెందిన జర్నలిస్టు భార్యకు కేవలం 3వేల పెన్షన్ అందిస్తున్నారని ఇకనుండి 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు పనిచేయకుండా పోయాయని, పని ఒత్తిడి వలన అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతురని తెలిపారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డ్స్ అందించటంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలను సంబంధించి పాలసీ ప్రకటించి ఇండ్ల స్థలాలు కేటాయించి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో వివిధ రకాల మీడియా సంస్థలు పుట్టగొడుగుల పుట్టు కొస్తున్నాయని పోటీ ప్రపంచాన్ని తట్టుకునేందుకు జర్నలిస్టులకు గడ్డుకాలం రాబోతుందని హెచ్చరించారు. మీడియా గడ్డు పరిస్థితులను అవగాహన చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన బాధ్యత జర్నలిస్టు యూనియన్ల భుజస్కందాలపై ఉందన్నారు. జర్నలిస్టు సమస్యల సాధన కోసం యూనియన్లకు అతీతంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని, రానున్న రోజులలో మీడియాస్థితిగతులు మరింత జటిలంగా మారనున్నాయని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు సాధించేవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. యూనియన్ సభ్యత్వ నమోదును పూర్తి చేసుకొని త్వరలోనే జిల్లా మహా సభలు నిర్వహించి నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. మంచి ఆలోచన విధానంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం టియుడబ్ల్యు జే హెచ్(143), టియుడబ్ల్యుజే (ఐజేయు) చెందిన కొందరు నాయకులు టిడబ్ల్యుజేఎఫ్ లో చేరడంతో వారికి దయాసాగర్ సభ్యత్వం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా నాయకులు ఎర్రం సతీష్ కుమార్, గుజ్జ సారేశ్వర్ రావు, చెరుకు సుధాకర్, ములకల లక్ష్మారెడ్డి, దూలం కుమారస్వామి,జగన్, వెల్దండి సత్యనారాయణ, రహీం పాషా, సృజన్, ఆకుతోట ప్రవీణ్, భూమిరెడ్డి, భాస్కర్, సమీర్, మార్క మురళీ కృష్ణ, రాజేందర్, సాగర్, తిరుపతి, మాదాసి ఉమేష్, ప్రభాకర్ల తోపాటు జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# గుడుంబా విక్రేతల అరెస్ట్..

-ఇద్దరిపై కేసు నమోదు..34లీటర్ల గుడుంబా స్వాధీనం

**మల్హర్‌రావు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** నిషేధిత గుడుంబాను అమ్మితే చటటన ప్రకారంగా చర్యలు తప్పవని కొయ్యూర్ ఎస్సై వడ్లకొండ నరేష్ తెలిపారు. శుక్రవారం కొయ్యూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల వల్లెంకుంట, కొయ్యూర్ గ్రామాలలో ఆకస్మిక తనిఖీలు చేసినట్లు తెలిపారు. నిషేధిత గుడుంబా తయారు చేస్తూ, విక్రయిస్తున్నటువంటి గద్దం రఘు, లకావత్ లక్ష్మీబాయ్ అనే ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి వద్ద 34లీటర్ల గుడుంబాను స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు. ఈమేరకు ఆ ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో వారితో పాటు ఎస్సై-2 రాజన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత కంటి అద్దాలను సద్వినియోగం చేసుకోవాలి

**-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు**

**-గారెపల్లిలో ఉచిత కంటి అద్దాల పంపిణీ**

**కాటారం, ఆగష్టు 15, ప్రభాతవార్త**

రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుసౌజన్యంతో, పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌లో కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి గారెపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న వందలాది మంది రోగులు ఈ సేవా కార్యక్రమం ద్వారా లబ్ధి పొందారు. కార్యక్రమానికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు స్వయంగా కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు చేరువ చేయడం, ముఖ్యంగా కంటి వెలుగు కోల్పోయే




పరిస్థితులను నివారించడం కోసం ఇలాంటి వైద్య శిబిరాలు, ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాలు ఎంతో అవసరం" అని పేర్కొన్నారు. అలాగే కంటి శస్త్రచికిత్సల తరువాత సక్రమమైన కంటి సంరక్షణ అవసరాన్ని వివరించి, పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య బృందం చేస్తున్న సేవలను ప్రశంసించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి, వైద్యులకు, నిర్వాహకులకు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ కోట రాజబాపు, కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-నమ్మయ్య, ఇజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఒన్న వంశవర్ధన్ రావు, టీపీసీసీ సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి, మాజీ ఎంపిపిలు పంతకాని సమ్మయ్య, బన్సోడ రాణిబాయి-రామారావు, డీసీసీ ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, తెప్పెల దేవేందర్ రెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, బడితెల రాజయ్య, పక్కల సడవలి, గద్దె సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా బీరెల్లి కరుణాకర్

**-జిల్లాకేంద్రంలో ప్రశంస పత్రాన్ని అందుకున్న కరుణాకర్**

**కాటారం, ఆగష్టు 15, ప్రభాతవార్త**



79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఉత్తమ ప్రశంస కార్యక్రమాన్ని నిర్వహించారు. కాటారం మండలం గంగారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న బీరెల్లి కరుణాకర్ విశిష్ట సేవలకు గాను గుర్తించి ఉత్తమ పురస్కారాన్ని అందజేపింది. ఈమేరకు రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయఖన, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా మండల పరిషత్ సిబ్బంది, తోటి పంచాయతీ కార్యదర్శులు, గంగారం గ్రామ ప్రజలు కార్యదర్శి కరుణాకర్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొంగల రాజేందర్



**భూపాలపల్లి, ఆగష్టు15, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా దొంగల రాజేందర్‌ను నియమిస్తూ జిల్లా అద్యక్షులు ఏడునుతుల నిషిధర్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. గత 20 ఏళ్లుగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీలో పలు విభాగాల్లో వివిద హోదాల్లో పనిచేసిన దొంగల రాజేందర్‌కు ప్రధాన కార్యదర్శిగా నియమించారు. 2006 నుండి ఫుల్ టైం కార్యకర్తగా పనిచేసిన క్రమంలో 2007లో మండల ఉపాద్యక్షులుగా, 2009లో బీజేపి మండల అద్యక్షులుగా రెండు సార్లు 2015 వరకు పనిచేశారు. 2019 నుండి ఓబీసీ మోర్చా జిల్లా అద్యక్షులుగా ఓబీసీ సమస్యలపై రిజర్వేషన్‌ల కోసం పనిచేశారు. సుభాస్‌కాలనీ, కృష్ణకాలనీ, యాదవకాలనీ వాసుల పట్టాల కోసం 172 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు చేపట్టి పట్టాలు ఇప్పించటంలో కీలక పాత్ర పోషించారు. అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో 1800 రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టగా జేఏసి ఆద్వర్యంలో చేపట్టి ఉద్యమానికి తనవంతు సహకారం అందించారు. అనేక సార్లు తెలంగాణ ఉద్యమంతో పాటు ఇతర ప్రజల సమస్యల విషయంలో పోరాటాలు చేసిన దొంగల రాజేందర్‌ను గుర్తించిన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిని కట్టబెట్టింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామంకు సహకరించిన రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తీరెడ్డి, జిల్లా అద్యక్షులు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమౌళిగౌడ్ తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నగూడూరులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చిన్నగూడూరు, ఆగష్టు15, ప్రభాతవార్త:**

మండలకేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ కార్యాలయాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయంలో తహశీల్దారు సంపత్‌కుమార్, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడివో యాకయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా పార్టీల కార్యాలయంలో పార్టీల మండల ఇంచార్జ్‌లు జెండాను ఎగురవేశారు. పాఠశాలల్లో చిన్నారుల వేషాధారణ ఆకట్టుకుంది. కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి, ప్రభుత్వ అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత

**కాటారం, ఆగష్టు 15, ప్రభాతవార్త**



79వ స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం కాటారం ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ధర్మజ్ ఫౌండేషన్ సహకారంతో కంపెనీ ప్రతినిధి మొగిలి అధ్యక్షతన శ్రీ రాజ రాజేశ్వర అగ్రిమాల్ గారెపల్లి వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. జీవితంలో మంచి హోదాలో స్థిరపడాలంటే చదువు ఒక్కటే సరైన మార్గమని, అట్టి మార్గాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకొని భవిష్యత్‌లో ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాటారం మండల ఫర్టిలైజర్ అండ్ ఫస్టిసైడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కవ్వాల చంద్రశేఖర్, చీమల రాజయ్య, ప్రధానోపాధ్యాయులు రవీందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు15, ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచందర్ రావు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే మన దేశానికి స్వాతంత్ర్య వచ్చి మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుతారపు వెంకటనారాయణ, ప్రేమ్‌చంద్‌వ్యాస్, కోండపల్లి రాంచంద్రమ్మ, తల్లాడి శ్రీనివాస్, దొంతు నరేష్, బాలునాయక్, స్వాతి, భూపతి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



## 19వ వార్డులో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మహబూబాబాద్ అగ్రికల్చర్, ఆగస్టు15, ప్రభాతవార్త:**



స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం 19వ వార్డులో బి.అజయ్ సారథిరెడ్డి ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రైవేట్ లెక్చరర్స్ రాష్ట్ర కార్యదర్శి నీలం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కన్వీనర్ చిదిరాల జ్ఞానేశ్వర్, బద్రినాథ్, శ్రీరంగం నవీన్, డాక్టర్ వెంకట్రాములు, నాగార్జున, నవీన్, నీలం కుమార్, వెంకట్రాం, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పి కార్యాలయంలో పంద్రాగస్టు వేడుకలు

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా ఎస్పి కార్యాలయంలో ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని, చట్టవ్యవస్థను కాపాడడం మనందరి బాధ్యత అన్నారు. నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణలో ప్రతి ఒక్కరు సమర్ధవంతంగా పనిచేయలాన్నారు. అనంతరం పోలీస్ సిబ్బంది, డిపిఓ సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి తిరుపతిరావు, ఏఆర్ డిఎస్పి శ్రీనివాస్, ఏవో, ఇన్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపియం నాయకులు నారాయణ మృతి

**గార్ల, ఆగస్టు15, ప్రభాతవార్త:**



మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు తెలగర్ల నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. నారాయణ మృతదేహంపై జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనివాస్, కవితా, అలువాల సత్యవతి, ఈశ్వర్‌లింగం, ఇమ్మడి గోవింద్, ఉపేందర్‌రెడ్డి, కార్యకర్తలు ఉమామహేశ్వర్ రావు, వీరభద్రం, నాగరాజు, అశోక్, నవీన్ తదితరులు ఎర్రజెండాను కప్పి నివాళులు అర్పించారు.




# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-మండలంలో

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

కాటారం, ఆగష్టు 15, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పీ సూర్యనారాయణ, కాటారం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ నాగార్జున రావు, ఎస్సై శ్రీనివాస్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఏ.నాగరాజు, ఎంపీడీఓ కార్యాలయంలో, కాటారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి, డిఆర్‌డిఓ బాలకృష్ణతో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, బిజేపి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పాగే రంజిత్ కుమార్‌లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు కలికోట శ్రీనివాస్, కిసాన్ సేవా సంఘం కాటారం సబ్ డివిజన్ ఫెర్టిలైజర్స్, ఫర్టిసైడ్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు తోట సమ్మయ్య, ఆయా సంఘాల ఆధ్వర్యంలో అధ్యక్షులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కరస్పాండెంట్‌లు, ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపజేశారు. కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు షఫీర్ ఖాన్, రాజశేఖర్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆయా శాఖ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల సిబ్బంది, ఆయా రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, స్వచ్ఛంధ సంస్థల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం

-అధికారులచే ప్రశంస పత్రాన్ని అందుకున్న ఆలయ ఈఓ

-అభినందనలు తెలిపిన ఆలయ సిబ్బంది, కాళేశ్వరం గ్రామస్థులు

కాళేశ్వరం, ఆగష్టు 15, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి ఆలయ ఈఓ ఎస్.మహేష్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఉత్తమ పురస్కారాల కార్యక్రమంలో ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. మే నెలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సరస్వతి పుష్కరాల సమయంలో తమ విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచినందుకు గాను మహేష్ సేవలను గుర్తించి ప్రశంస పత్రాన్ని అందించడం జరిగిందని అధికారులు వెల్లడించారు. కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానం ఈఓ ప్రశంస పత్రాన్ని అందుకోవడం పట్ల ఆలయ సిబ్బంది, అర్చకులు, కాళేశ్వరం గ్రామ ప్రజలతో పాటు ఆయా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు ఈఓ మహేష్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## హరితలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మేనేజర్ జక్కం సురేష్

కాళేశ్వరం, ఆగష్టు 15, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని హరిత హోటల్ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హరిత హోటల్ మేనేజర్ జక్కం సురేష్ సిబ్బందితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఎందరో త్యాగధనులతో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. వారిని స్మరించుకునేందుకు గాను స్వాతంత్ర్య వేడుకలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. హరిత హోటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవలకు గుర్తింపు

-ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్న ఎస్సై శ్రీనివాస్

కాటారం, ఆగష్టు 15, ప్రభాతవార్త



విధి నిర్వహణలో సేవలకు గుర్తింపు గాను కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్‌కు ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందజేశారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా తోటి ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, కాటారం మండల ప్రజలు ఎస్సై శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జర్నలిస్టుల నివేశన స్థలాల సాధనే ప్రెస్‌క్లబ్ ధ్యేయం

-మహాముత్తారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా రాంచందర్

మహాముత్తారం, ఆగష్టు 15, ప్రభాతవార్త





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల నూతన ప్రెస్‌క్లబ్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులు పంతకాని రామయ్య, అధ్యక్షులుగా కండెల రాంచందర్, ప్రధాన కార్యదర్శిగా పంతకాని సూర్యనారాయణ, ఉపాధ్యక్షులుగా బోడ రాజు నాయక్, కోశాధికారిగా జాడి రాజు, కార్యదర్శిగా గోక సదానందం, ముఖ్య సలహాదారులుగా తాటి బాపు, అజ్మీర దాకు నాయక్, రంగు శ్రీనివాస్, సభ్యులుగా ఆర్.సురేష్, గంధం రాజులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈసందర్భంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ రాంచందర్ మాట్లాడుతూ..ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి సమన్వయంతో ముందుకు సాగుతూ తోడ్పడుతానని, జర్నలిస్టుల నివేశన స్థలాల సాధనే ప్రెస్‌క్లబ్ ధ్యేయమన్నారు. ప్రెస్‌క్లబ్ సభ్యులకు వార్తల పరంగా ఏదేని సమస్యలు తలెత్తితే సంఘటితంగా పోరాడి సమస్యలు పరిష్కారం చేసుకుంటామని తెలిపారు. అనంతరం మండలంలోని ఆయా శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, మండల ప్రజలు ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎంపీడీఓ శ్రీనివాస రావుకు ఉత్తమ సేవ పురస్కారం

మహాముత్తారం, ఆగష్టు 15, ప్రభాతవార్త



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎం.శ్రీనివాస రావు శుక్రవారం ఉత్తమ సేవా పురస్కారంను రాష్ట్ర ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మీ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న ఎంపీడీఓ శ్రీనివాస రావుకు మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో పాటు మండలంలోని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

మహాముత్తారం, ఆగష్టు 15, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దండు శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలంలో ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, అదవిముత్తారం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మహేందర్ కుమార్ యాదవ్, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ గుర్రాల ప్రశాంత్ కుమార్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సందీప్ కుమార్, పిఏసిఎస్‌లో ఛైర్మన్ సోమ శాంతకుమార్, జడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయులు జాతోత్ రాంసింగ్ నాయక్, మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు తాళ్లపెల్లి రజిత, గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంచందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పక్కల సడవలి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజాత, ఆయా గ్రామ పంచాయతీలలో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు జాతీయ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో పిఏసిఎస్ సిఈఓ మార్క శ్రీధర్, నాయబ్ తహశీల్దార్ సందీప్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బానోత్ భాస్కర్, సూపరిండెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్య దినోత్సవం

-కాళేశ్వరంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కాళేశ్వరం, ఆగష్టు 15, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కాళేశ్వరం పోలీస్ ఠాణాలో ఎస్సై-2 భగవత్, కాళేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేకాధికారి, నాయబ్ తహశీల్దార్ క్రిష్ణ, శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్యనిర్వహణాధికారి ఎస్.మహేష్, గిరిజన ఆశ్రమ పాఠశాల, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరింపజేశారు. జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. అదేవిధంగా మహదేవపూర్ మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయాలలో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపజేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు

నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని ఇందిరా గాంధీ స్ఫూర్తిని ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. నిరుద్యోగ యువకులకు 60వేల ఉద్యోగ అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిందని అన్నారు. మీ అందరి ఆదరణతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం మీకు ఎల్లవేళలా



అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. శుక్రవారం రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని విద్యావంతులకు ఉద్యోగులకు విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 24 వార్డులోని సమస్యలపై పూర్తి అవగాహన ఉందని ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి పిసిసి మెంబర్ పెండెం రామానంద్, పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అధ్యక్షత వహించారు. 24వ వార్డు అధ్యక్షులు కోలా చరణ్, మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, వరంగల్ ఓబిసి అధ్యక్షులు ఓర్స్ తిరుపతి, వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షురాలు పార్వతమ్మ, నర్సంపేట మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ

చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త



మండలంలోని జల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం స్పోర్ట్స్ యూనిఫామ్స్‌ను పంపిణీ చేశారు. 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు పి. జగన్మోహన్ యొక్క సోదరీమణులు కొడకండ్ల విజయలక్ష్మి, పట్టురు శ్రీలత కలిసి విద్యార్థులకు 30వేల రూపాయల విలువ గల స్పోర్ట్స్ యూనిఫామ్ అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ పాఠశాల హెచ్ఎం సరళ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం వారు ముందుకు రావడం ఎంతో గర్వకారణం అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకొని దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధికి సహకరించాలన్నారు. కాగా దాతలకు వారు ధన్యవాదములు తెలిపారు. అలాగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన

నెక్కొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త




రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. శుక్రవారం 79వ స్వతంత్ర దినోత్యవం వేడుకల్లో భాగంగా ఖిలా వరంగల్ ఖుష్‌మహల్లో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు వరంగల్ కలెక్టర్ సత్యశారద దేవి పాల్గొని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల మరియు కళాశాల నెక్కొండకు చెందిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీలకు, పదవ తరగతి పూర్తి చేసి జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రశంసిస్తూ ప్రశంశాపత్రాన్ని మరియు ఒక్కొక్కరికి పదివేల రూపాయాల నగదు బహుమతులు అందజేశారు. విద్యార్థుల అత్యున్నత ప్రతిభకు కృషి చేసిన పాఠశాల ప్రిన్సిపల్ జి. శ్రీదేవి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.

## పోస్ట్ ఆఫీస్‌లో అభివృద్ధి శూన్యం

నెక్కొండ, ఆగస్టు 15, ప్రభాతవార్త



పోస్ట్ ఆఫీస్‌లో అభిశృద్ధికి శూన్యంగా ఉంది. శుక్రవారం నెక్కొండ మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయం స్వతంత్ర దినోత్సవ వేడుకలకు దూరంగా ఉంది. దేశవ్యాప్తంగా ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు జరిగితే పోస్ట్ ఆఫీస్ కార్యాలయ సిబ్బంది మాత్రం స్వతంత్ర వేడుకలను నిర్వహించలేదు. జెండాను ఎగురవేయకుండా కార్యాలయానికి అందరూ ఉద్యోగులు డుమ్మా కొట్టారు. ఉదయం 10 దాటన గేటు తాళం తీయలేదు.

## లెనిన్ నగర్‌లో పంద్రాగస్టు వేడుకలు

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు15, ప్రభాతవార్త:

మహబూబాబాద్ పట్టణంలోని లెనిన్ నగర్ అంగన్వాడి సెంటర్‌లో 79వ పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ స్నేహబిందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాల ప్రతిఫలమే మనం నేడు స్వంతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌చైర్మన్ మార్నేని వెంకన్న, పిట్టల గోపాల్, సలువాది దిలీప్, యాకన్న, రాజు, గండికోట వెంకన్న, కార్తీక్, భారతమ్మ, పిల్లలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయజెండావిష్కరణ

జనగామ టౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త:



జనగామ పట్టణంలోని ఆర్టీసీ చౌరస్తాలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జనగామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం కార్తీక్ మాట్లాడుతూ మనకు స్వాతంత్రం సిద్ధించి 78 సంవత్సరాలు గడుసున్న సందర్భంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు రాబోయే వందఏళ్లలో భారతదేశ పటిష్టతకు అభివృద్ధికి విద్యార్థులు యువత పునరంకితం కావాలన్నారు. విద్యార్థులలో స్వాతంత్రంకోసం పోరాడిన ఆనాటి స్వాతంత్ర అమరవీరుల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వారి యొక్క స్ఫూర్తిని తీసుకొని దేశ పునఃనిర్మాణంలో భాగస్వామ్యం కావాలని, విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించుకొని సమాజ సేవకు పాటుపడాలన్నారు. రాబోయే వంద సంవత్సరాలలో భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దాలని, ఈ యొక్క బాధ్యత విద్యార్థుల మీద, యువత మీదనే ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు తోట వృత్తికి సాయి, ఏబీవీపీ నగర కార్యదర్శి సాయి, ఏబీవీపీ జిల్లా నాయకులు గణేష్, రాజు, మహేందర్, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వరస్వామి ఆలయంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

చిల్పూర్, ఆగస్టు 15 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు మూడు రంగుల జాతీయపథాకం ఎగురవేశారు. ఈ కార్యక్రమం ఆలయ ఈవో బి. లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించగా, కార్యక్రమానికి వచ్చిన భక్తులకు గ్రామస్తులకు చైర్మన్ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు గణగోని రమేష్, వేముల వెంకటేశ్వర్లు, రత్నాకర్ రెడ్డి, చల్ల వెంకటరమణ దేవి, భూక్య శ్రీనునాయక్, కొల్లిపాక రాజు, ముఖ్య అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, గ్రామస్తులు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ

చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త




మండలంలోని అమీనాబాద్ గ్రామంలో మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు సయ్యద్ మౌలానా తండ్రి సయ్యద్ అసూల్ శుక్రవారం మరణించారు. విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ వారి స్వగృహానికి చేరుకొని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కడుదూరి సంపత్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మొగులోజు దామోదర్, గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సౌరపు రమేష్, మారారి శ్రీను, మిల్కూరి దామోదర్ రెడ్డి, ఊరుగొండ కుమార్ స్వామి, కడుదూరి కొమురయ్య, సింగరబోయిన రాజు, బండి దిలీప్, మురహరి రఘు, ఉరుగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తడి పోస్తున్న పాకాల

### -పూజలు చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ఖానాపురం, ఆగసున 15, ప్రభాతవార్త

మండలంలోని ప్రధాన నీటి వనరులైన పాకాల సరస్సు శుక్రవారం మత్తడి పోసింది. సరస్సు పూర్తిస్థాయి నీటిమట్టం 30.2ఫీట్లు కాగా పూర్తిస్థాయిలో నిండుకోని మత్తడి పరవ్వళ్లు తొక్కుతుంది. దీంతో పలు ప్రాంతాలకు చెందిన పర్యాటకులు భారీగా తరలివచ్చి ఆనందంగా గడిపారు.

-పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరెడ్డి...



పాకాల సరస్సు మత్తడి పోయడంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. కట్ట మైసమ్మతో పాటు మత్తడి నీటి వద్ద పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ సరస్సు పూర్తిస్థాయిలో నిండుకోని మత్తడి పోయడం సంతోషకరమన్నారు. పాకాల కాలువలను అభివృద్ధి చేసి రైతులకు అండగా నిలుస్తామన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జన్మోహన్ రెడ్డి, నాయకులు వెంకటాప్రసాద్‌రావు, భిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క

*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*

79వ స్వాతంత్ర్య దినోత్సవ పంద్రాగస్టు వేడుకలు శుక్రవారం అట్టహాసంగా జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో కొనసాగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు, సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వేడుకలకు విచ్చేసిన చిందం రాజా మల్లు స్వాతంత్ర సమరయోధునికి మంత్రి సన్మానించారు. జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు మంత్రి ప్రశంసా పత్రాలు పంపిణీ చేశారు. డిఆర్డిఏ ద్వారా మహిళ సంఘాలకు బ్యాంకు లింకేజి రుణాలు 492 సంఘాలకు, 31 కోట్ల 50 లక్షల చెక్కును జిల్లా సమాఖ్య సభ్యులకు మంత్రి అందచేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా ఇద్దరు లబ్ధిదారులకు కుట్టు మిషన్ లను పంపిణీ చేశారు. 10వ తరగతి, ఇంటర్ లో టాపర్లుగా నిలిచిన 4గురు విద్యార్థులకు 10 వేల చొప్పున బహుమానం అందించారు. మెప్మా క్రింద 148 స్వయం సహాయక మహిళా సంఘాలకు 17 కోట్ల 36 లక్షల 98 వేల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశారు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు



ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వ్యవసాయ, ఉద్యానవ పట్టు పరిశ్రమ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, గృహ నిర్మాణ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సందర్శించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు ఎస్పి సదానందం, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఎస్ ఎస్ టి యు వైస్ చాన్సలర్, గ్రంథాల సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేశ్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, జిల్లా లోని అన్ని కార్యాలయల సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమంతుడు...



*ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,*



ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలనే లక్షణాలు పుట్టుకతోనే పునికి పుచ్చుకొని, ఉద్యోగరీత్యా ఉన్న ఊరుని వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్ళిన పుట్టిన ఊరు పై మమకారం వదలక, తన తల్లి తండ్రి జాలిగపు. లక్ష్మి ౣ, జాలిగాపు, కొండయ్య పేరుతో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. తన విధి నిర్వహణలో రెండుసార్లు ఉత్తమ వ్యవసాయ అధికారిగా ఉన్నతాధికారుల ప్రశంసలు పొంది, అవార్డులు పొందిన జాలిగాపు అవినాష్ వర్మ ప్రస్తుతం ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతంలో సహాయ వ్యవసాయ సంచాలకులుగా పని చేస్తున్నారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం కృషి. జాలిగాపు అవినాష్ వర్మ. సహాయ వ్యవసాయ సంచాలకులు. ఏటూరునాగారం. పూర్వపు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని (ప్రస్తుతం భూపాలపల్లి జిల్లా) చల్లగరిగ అనే గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్లో తన తండ్రి జాలి గాపు కొండయ్య అటెండర్ గా విధులు నిర్వహిస్తూ దీర్ఘకాలంగా ఎంతోమంది విద్యార్థు లకు ఉన్నత విద్య అభ్యసించే విధంగా దోహదం చేశారన్నారు. తాము ముగ్గురు అన్నదమ్ములమని అందరిలో చిన్నవాడినైనా నేను స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే పదవ తరగతి వరకు విద్యను అభ్యసించి పై చదువులకై వరంగల్ పట్టణంలోని మెహబూబియా పంచదాన్ జూనియర్ కాలేజ్ నందు ఇంటర్మీడియట్ ప్రథమ స్థానంలో నిలిచి ఆ తరువాత వ్యవసాయం పై మమకారంతో 1993 1997 వరకు వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట ఖమ్మం జిల్లాలో వ్యవసాయ పట్టా పొంది 2005 సంవత్సరంలో వ్యవసాయ శాఖలో మండల వ్యవసాయ అధికారిగా ప్రస్తుత మంచిర్యాల జిల్లాలోని జైపూర్ మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టారన్నారు. ప్రస్తుతం ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతంలో సహాయ వ్యవసాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్నారు. తన ఉన్ననతమైన స్థితికి కారణమైన ప్రభుత్వ పాఠశాలకు తన వంతుగా సాయం అందించాలనే తపనతో మొదటగా 2006 జనవరిలో ఆ పాఠశాలలోని ఆవరణంలో 300 వరకు మొక్కలను నాటించానన్నారు. అలా మొదలుపెట్టి పాఠశాల విద్యార్థులకు క్రీడా స్ఫూర్తిని నింపాలని నా తండ్రి జాలిగాపు కొండయ్య జ్ఞాపకార్థం క్రీడా పోటీలు నిర్వహించానన్నారు. అదే క్రమంలో నా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులలో చదువుపై శ్రద్ధ కలిగించుటకు పదవ తరగతిలో పాఠశాలలో ఉత్తమ విద్యార్థులను సన్మానించి, మిగతా విద్యార్థులు కూడా మంచి మార్కులు తెచ్చుకుని భవిష్యత్తులో స్థిరపడే విధంగా చేయాలని 2006 సంవత్సరం నుండి పాఠశాలలో ప్రథమస్థానంలో ఉత్తీర్ణత సంపాదించిన వారికి బంగారు పతకం, ద్వితీయ స్థానం సంపాదించిన వారికి వెండి పథకం అందించాలనే నిర్ణయం2006వ సంవత్సరంలో తీసుకొని, వారికి ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి, శాలువాలతో సత్కరించి ఒక్కొక్కరికి ఒక వెయ్యి రూపాయలు నగదు బహుమతిగా అందజేస్తున్నామన్నారు. ఈ బృహత్తర కార్యక్రమం ప్రతి సంవత్సరం ఆగస్టు 15 న విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు, గ్రామ ప్రజల సమక్షంలో ఇవ్వడంతో అటు విద్యార్థుల్లోనూ ఇటు తల్లిదండ్రులలోను చదువుకు ఉన్న విలువను తెలిసే విధంగా గత 18 సంవత్సరాలుగా నిరాటంకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు పేద విద్యార్థులకు విద్యను అభ్యసించడంలో ఎదురయ్యే ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని తనకు తోచినంతలో విద్యార్థులకు ఆర్థిక సహాయం కూడా అందిస్తున్నానన్నారు. ఇలా విద్యార్థులకు విద్య విలువ తెలిసే విధంగా చేస్తూ విద్యార్థుల మధ్య పోటీ తత్వం పెరిగే విధంగా, విద్యతోనే సమగ్ర అభివృద్ధి చెందగలుగుతారన్నారు. తనకి జన్మనిచ్చిన తల్లిదండ్రులని స్మరించుకుంటూ, తను పుట్టిన ఊరుని, తన భవిష్యత్తుకు పునాది వేసిన పాఠశాలకు తన వంతు సహకారం అందించడం అమితానందంగా ఉందని ప్రభాతవార్తకు తెలిపారు

# ఘనంగా 79 స్వాతంత్ర వేడుకలు

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాతవార్త*

వెంకటాపురం(నూగూరు) మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలల్లో అన్ని రకాల కార్యాలయా లో జాతీయ జెండా ఎగరవేశారు. తాసిల్దార్ కార్యాలయంలో మండల తాసిల్దార్ మేడ వేణుగోపాల్ జండా ఎగరేశారు. ప్రతి పౌరుడు దేశభక్తిని సాటి చెప్పాలని పిలుపునిచ్చారు. పాఠశాలల్లో సాంస్కృతి కార్య క్రమాలు నిర్వహించారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. జాతీయ జెండాలతో భరత మాతకు జై అంటూ ర్యాలీలు నిర్వహించారు. నేటి బాలలే రేపటి పౌరులని దేశ భవిష్యత్తు నేటి బాలబాలికల చేతిలో ఉందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి స్వతంత్ర



భారత్ కి జై అంటూ నినాదాలు చేశారు. అన్ని కార్యాలయాల్లో స్వీట్లు పంచుకొని స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.




## ఉత్తమ రెవెన్యూ అధికారి గిరిబాబు, మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ అవార్డు స్వీకరణ

*ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ తహసిల్దారు బాధ గిరిబాబు పంద్రాగస్టు సందర్భాన్ని పురస్కరించుకొని ఉత్తమ అధికారి అవార్డుకి ఎంపికయ్యారు. ఈ అవార్డు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా శుక్రవారం అందుకున్నారు. వెంకటాపూర్ మండల తాసిల్దారుగా విధుల్లో చేరినప్పటి నుండి ఆయన నిబద్ధతతో పని చేస్తున్నాడు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి కార్యక్రమంలో వెంకటాపురం మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఈ భూభారతి కార్యక్రమాన్ని ఎమ్మార్వో గిరిబాబు తోటి సిబ్బంది సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. అలాగే రామప్ప యూనేస్కో గుర్తింపు పొందిన దేవాలయం వద్ద మిస్ వరల్డ్ మహిళలు రావడం, దాన్ని కూడా సక్సెస్ చేయడంలో తాసిల్దార్ కృషి ఎంతగానో ఉంది. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్న ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ గిరిబాబును ఉత్తమ తహసిల్దార్ అవార్డుకు ఎంపిక చేశారు. జిల్లా మంత్రి సీతక్క చేతుల మీదుగా స్వాతంత్ర దినోత్స్నవ సందర్భంగా అవార్డు అందజేశారు. రెవెన్యూ డిపార్ట్మెంట్లో రికార్డు అసిస్టెంట్ గా 2001లో విధుల్లో చేరిన గిరిబాబు మొదట నెల్లికుదురు మండల తహసిల్దార్ కార్యాలయంలో విధుల్లో చేరారు. ఆ తరువాత 2006వ సంవత్సరంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ పొందారు. 2017లో డిప్యూటీ తహసిల్దారుగా పదోన్నతి పొంది తొర్రూరు రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహించారు. 2024వ సంవత్సరంలో మండల తాసిల్దారుగా పదోన్నతి పొంది ములుగు జిల్లా తాడువాయి మండల తహసిల్దారుగా నియామకమయ్యారు. అక్కడి నుండి 2025లో వెంకటాపూర్ తహసిల్దారుగా బదిలీ అయి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. పంద్రాగస్టు పురస్కరించుకొని ఉత్తమ తహసిల్దారుగా అవార్డు స్వీకరించిన సందర్భంగా వెంకటాపూర్ తహసిల్దార్ కార్యాలయ రెవెన్యూ ఇన్స్పెక్టర్ విజేందర్, సిబ్బంది గిరిబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## త్రివర్ణ పతాకాన్ని ఎగరావేసిన బిఆర్ఎస్ శ్రేణులు

*ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :*



జేడీ మల్లంపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల , పార్టీ అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు చీదర సంతోష్, ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, చంద కుమార్, చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తోటకూరి మనోహర స్వామి,మొర్రి రాజు యాదవ్, ఇటు కాల నరహరి, చిట్టి రెడ్డి మల్లారెడ్డి, ఏం పెల్లి శంకర్, పెద్ది రాకేష్ రెడ్డి, గందు రవి, కుక్కల సంపత్, ఎండి షమీం పాషా, రేణకుంట్ల సురేష్ , బొమ్మ కంటి రమేష్, మాచర్ల రాజమోళి, మంద కొమ్మాల్, పాషా, జిల్లా యూత్ వింగ్ చోటు మొహమ్మద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 15:** మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ప్రాజెక్ట్ అధికారిని చిత్రా మిశ్రా ఐఏఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో, మండల పరిషత్ కార్యాలయంలో, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ,తాసిల్దార్ కార్యాలయం ,పోలీస్ స్టేషన్ ,ప్రభుత్వ పాఠశాలలు ,జూనియర్ కళాశాలలో, అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. పలు ప్రైవేట్ పాఠశాలలు, ఆటో యూనియన్ నాయకులు, మరియు బి ఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద,కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో, బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో మరియు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో , ఆయా అధ్యక్షులు జాతీయ జెండాను ఎగరవేశారు,. ఈ సందర్భంగా ఐటీడీఏ కార్యా లయంలో జరిగిన సమావేశంలో ప్రాజెక్ట్ అధికారిని చిత్ర మిశ్రా ఐఏఎస్ మాట్లాడుతూ 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుభా కాంక్షలు తెలియ జేసి, ఆదివాసుల అభివృద్ధి యే ఐటీడీఏ లక్ష్యమని అన్నారు. గిరిజన సహాయ నిధి పథకం ద్వారా 2024 !!2025 సంవత్సరంలో 76 మందిగిరి జనులకు 17.25 లక్షల మంజూరు చేయడం జరిగిందన్నారు. రాజీవ్ యువ వికాసం



పథకం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ములుగు జిల్లాకు 2,491 మంది గిరిజన లబ్ధిదారులు,27 కోట్ల 17 లక్షల టార్గెట్ ను కేటాయించడం జరిగింది అన్నారు, గిరి వికాసం పథకం ద్వారా ఆర్వో ఎఫ్ ఆర్ భూములు కలిగి ఉన్న ఎస్టీ రైతులకు సోలార్ పంప్ సెట్ అందించడం జరుగుతుందని ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములు కలిగి ఉన్న రైతుల వివరాలు సేకరించడం జరుగు తుందన్నారు. అటవీ హక్కుల పథకం కింద పోడు పట్టాలు పొందిన ప్రతి రైతుకు రైతు భరోసా పథకం వర్తింప చేయడం కోసం ఐటీడీఏ ద్వారా ములుగులో 1037 మంది గిరిజన రైతుల ఆధార్ కార్డు వెరిఫికేషన్ పూర్తిచేసి గిరిజన సంక్షేమ శాఖ హైదరాబాద్ వారికి పంపించడం జరిగిందని త్వరలోనే వారికి రైతు భరోసా వచ్చేటట్లు చర్యలు చేపట్టడం జరిగింది అన్నారు. ఐటీడీఏ ఎటునాగారం ఆధ్వర్యంలో 19 గిరిజన నిరుద్యోగ యువకులకు జోనల్ స్టాప్ ట్రైనింగ్ కాలేజీ తెలంగాణ ఆర్టీసీ వరంగల్ నందు ఇరవై ఒక్క రోజులపాటు ఉచిత వసతి కల్పించి శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు ఐటిడిఏ ద్వారా 2024 25 విద్యా సంవత్సరానికి గిరిజన విద్యార్థినీ విద్యార్థులు నీట్ ఐఐటి విద్యాసంస్థల్లో సీటు వచ్చిన వారికి ఆర్థిక సాయం కింద 38 మంది గిరిజన విద్యార్థిని విద్యార్థులకు 15 లక్షల 96,366 చెక్కుల రూపంలో అందించడం జరిగిందని అలాగే 28 మంది విద్యార్థులకు 12 లక్షల 45 వేల రూపాయల విలువగల లాప్టాప్ లు అందజేయడం జరిగిందన్నారు. గిరిజనుల వైద్య సేవల కొరకు మూడు ఉచిత అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయని, అలాగే వైద్యాధికారుల ఖాళీలను కాంట్రాక్టు పద్ధతిలో నియమించడం జరిగిందని ఈ సంవత్సర కాలంలో 1193 మెడికల్ క్యాంపులు నిర్వహించి 5391 మందికి స్క్రీనింగ్ చేసి వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. అలాగే గిరిజన మత్స్య పారిశ్రామిక సొసైటీలు ఏర్పడడం చేయడం జరిగిందని ఉచితంగా గిరిజనులకు చేప పిల్లలను పంపిణీ చేసి చెరువుల్లో విడుదల చేయడం జరిగిందని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు జాతీయ స్ఫూర్తిని పెంపొందించే దిశగా పలువురిని ఆకట్టుకున్నాయి అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు ,పాఠశాలల ఉపాధ్యాయులు ,విద్యార్థిని ,విద్యార్థులు ఆదివాసి గిరిజనులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త**

మండలంలోనిగురువారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో, తాహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, మండలం లో ఉన్న 18 గ్రామ పంచాయతీలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. గ్రామాలలో ఎక్కడ చూసినా త్రివర్ణపతాక రెపరెపలతో వీధులన్నీ ముస్తా బై ప్రజల్లో ఒక ఉద్విగ భరిత దేశభక్తి వాతావరణం నెలకొంది. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో సృజన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఎంపీడీవో కార్యాలయంలో జంపాల మమత జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.పసర పోలీస్ స్టేషన్ లో సి.ఐ. పత్తిపల్లి దయాకర్. ఎస్ ఐ అచ్చు కమలాకర్,స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. పసర గ్రామ పంచాయతీ కార్యదర్శి రఘు స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం, పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మధు జెండాను ఎగరవేశారు. మండలంలోని ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయాల వద్దా పంచాయతీ ప్రత్యేక అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. చల్వాయి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గండు కుమార్, జెండా ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ విగ్రహం వద్ద, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ జాతీయ జెండాను ఎగురవేసి మండల ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగేపసర చౌరస్తాలో భారతీయ




జనతా పార్టీ మండల అధ్యక్షుడు మార్క సతీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పసర సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల ప్రధాన కార్యదర్శి సోమ మల్లారెడ్డి జాతీయ జెండాను ఎగర వేశారు. స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామాలలో పాఠశాలల విద్యార్థులు ర్యాలీలు నిర్వహించారు. ర్యాలీలో స్వతంత్ర సమరయోధులు, దేశ నాయకుల వేషధారణలతో సెయింట్ మేరీస్ చిన్నారులు అలరించారు.పసర, చల్వాయి, గోవిందరావుపేట, గ్రామాలలో కుల సంఘ భవనాలు, యువజన సంఘాల కార్యాలయాలు,వద్ద జాతీయ పథకాన్ని ఎగరవేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న సాంబశివరెడ్డి

**ఉత్తమ యన్ జి ఓ " వికాస్ అగ్రి ఫౌండేషన్ " ...**

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాతవార్త** ములుగు జిల్లా కేంద్రంలో తంగేడు మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు ప్రధానం చేశారు.మంగపేట మండలం అకినేపల్లి మల్లారం గ్రామానికి చెందిన "వికాస్ అగ్రి ఫౌండేషన్, "వివేకా రైతు ఉత్పత్తిదారుల సంఘం" ఉత్తమ రైతు సేవా ప్రతిభ కనబరిచినందుకు సాంబశివరెడ్డికి ఉత్తమ అవార్డు ప్రధానం చేశారు .ఉద్యానవనాలు, పట్టు పరిశ్రమల శాఖ వికాస్ అగ్రి ఫౌండేషన్ , వివేక ఎఫ్ పి ఓ ని జిల్లా ఉత్తమ రైతు అవార్డుకు ఎంపిక చేయడంతో జిల్లా రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ మహేందర్ జి ,జిల్లా అదనపు ఎస్పి సదానందం ల నుండి ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రం జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అందుకున్నారు. సాంబశివరెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు తమకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. రైతులకు ఇంకా ఎక్కువ సేవలు అందించేందుకు కృషి చేస్తానని అయన తెలిపారు. తనకు ఈ అవార్డు బహుకరించినందుకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ,జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు కు రైతులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి ,ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఏటూర్‌నాగారం వార్త

# భాజపా ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**గోవిందరావుపేట ప్రభాతవార్త**



మండలం లోని పసర గ్రామంలో 79వ భారత స్వతంత్ర దినోత్సవం వేడుకలో భాగంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మార్క సతీష్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది, అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, స్వాతంత్రం కోసం ఎంతోమంది పోరాటం చేసి, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బ్రిటిష్ పాలకుల పైన పోరాటం చేసి అమరులైనారని, ఆ స్ఫూర్తితోనే మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పని చేస్తున్నారని, దేశం వైపు ఇతర ఏ దేశం వారైనా చూస్తేనే తరిమికొట్టే రోజులను చూస్తున్నామని, అందులో భాగంగానే ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు తక్కళ్ళపల్లి దేవేందర్ రావు, ధర్మారావు , ఏనుగు రవిందర్ రెడ్డి, కొత్త సుధాకర్ రెడ్డి, మద్దినేని తేజరాజు , మేరుగు సత్యనారాయణ, కర్ర సాంబశివరెడ్డి, ఏదునూరి రమేష్, ఆకుల రవీందర్, వలుపదాసు రవిశంకర్, వంగాల సోమిరెడ్డి, బర్ల సంజీవరెడ్డి, మల్లారెడ్డి, కిరణ్, శ్రీను, పాల్గొన్నారు,

# అత్యంత వైభవంగా జరిగిన పంద్రాగస్టు వేడుకలు

**మండలంలో ఎగిరిన త్రివర్ణ పతాక జెండాలు,,**

**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 15** అత్యంత వైభవంగా పంద్రాగస్టు



వేడుకలు జరిగాయి, మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర్యవేడుకలను నిర్వహించారు. ఎంపిడి ఒ,,తహశీల్దార్, పోలీసు స్టేషన్, ఆశ్రమస్కూల్స్, సాకారసంఘం, కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం ఎగురవేశారు, అదికారులు ,పోలీషులు, ఉపాద్యాయులు ,హెడ్మాస్టర్లు,హాజరై జెండా పండుగను వైభవంగా నిర్వహించారు మంలం పరిదిలోని ప్రభుత్వ హైస్కూల్స్ ,, హాస్టల్, ప్రాథమిక పాఠశాలలు, కాటాపురం, బీరెల్లి, మేడారం, కొడిశల, పోచాపురం, కస్తూర్బా,ఇందిరానగరం, పి హెచ్ సిలు, కాటాపురం, కొడిశల తాడ్వాయి, ఆసుపత్రిల్లో జెండాను ఎగురవేశారు, విద్యార్థులకు స్వీట్లు పంపిణి చేశారు. పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో అదికారులు, ఉద్యోగులు, హెడ్మాస్టర్లు, ఉపాద్యా యులు, విద్యార్థులు జి పి కార్మికులు కార్యదర్సులు హాజర య్యారు. మండలం పరిధిలోని అన్నిగ్రామాలలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# అనారోగ్యంతో విద్యార్థి మృతి

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం) ప్రభాతవార్త:** వెంకటాపురం (నూగూరు) మండలం బెస్తగూడెం గ్రామపంచాయతీ కమ్మరిగూడెం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి .గ్రామస్తులు తెలిపిన వివరాలు.. రెండవ తరగతి చదువుతున్న తోకల నితీష్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందాడు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాల్గొనేందుకు పాఠశాలకు బయలుదేరు సమయంలో అకస్మాత్తుగా నొప్పి అంటూ తల్లిదండ్రులకు తెలిపాడు. తల్లిదండ్రులు వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలుస్తుంది. దీంతో కమ్మరిగూడెం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

# హసన్‌పర్తి లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**హసన్ పర్తి, ఆగస్టు 15, ప్రభాతవార్త.**

హసన్ పర్తి మండల కేంద్రంలో వివిధ కాలనీలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల లో ప్రిన్సిపాల్ తిరుమలేశ్వర్ రెడ్డి, సుజాత విద్యానికేతన్ లో ప్రిన్సిపల్ రాంబాబు, నేతాజీ పాఠశాలలో ప్రిన్సిపల్ జ్ఞానేశ్వర్ లో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను నిర్వహించుకున్నారు అదేవిధంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఆటో కార్మికులు స్థానిక సీఐ చేరాలు, ఎస్సై లు దేవేందర్, రవి, సిద్దయ్యలతో కలిసి స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించుకున్నారు. హసన్ పర్తి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద చెరువు కట్టపై వాకర్స్ ఆకుతోట రమేష్ , కోడెల మురళి



, అరెల్లి వెంకటస్వామి , రేపల్లి ప్రకాష్ , సతీష్ , సాంబయ్య , వెంకటయ్య , జన్ను రవీందర్, పోతరాజు ప్రభాకర్, దూడల ప్రకాష్, బరుపటి జ్ఞానేశ్వర్ ల సమక్షంలో జండా పండుగను నిర్వహించుకున్నారు. అంతేకాకుండాహసన్‌పర్తి 66వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యం లో స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో 66వ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్ పాల్గొని జాతీయ జండా ను ఎగరవేశారు. వారితో పాటు ఈ కార్యక్రమం లో హసన్‌పర్తి మండల పార్టీ అధ్యక్షుడు బండి రజినీ కుమార్ కందుకూరి చంద్రమోహన్, సీనియర్ నాయకులు వల్లల యాదగిరి, ఉపాధ్యక్షుడు ఇమ్మడి రాజేందర్, యూత్ అధ్యక్షులు వల్లల శ్రీకాంత్, గౌడ్, సీనియర్ నాయకులు బోడ యుగెందర్, గిన్నరపు రవీందర్, గౌరిశెట్టి కృష్ణమూర్తి, పాడి మల్లారెడ్డి,వీసం కరుణాకర్ రెడ్డి, నేదునూరి కుమారస్వామి, ఆరెపల్లి శ్రావణ్ , మేకల రాజేందర్, కేదాసి రాకేష్ ,నలిగేటి సాంబయ్య,నలిగేటి అనిల్ , జల్లి సాంబరాజు,నరేష్, పప్పుల కుమార స్వామి,శోభన్, మురళి, మల్లయ్య ,వేల్పుల సాయి యాదవ్, అమీర్ శెట్టి ప్రవీణ్,నల్ల కిరణ్, ఆకుల ప్రభాకర్, గోప రాజు ప్రసాద్, కాజీపేట అన్నమాచారి, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు, లారీ ఢీ

### 20 మందికి తీవ్ర గాయాలు

### సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , ఝాన్సి రెడ్డి

**రాయపర్తి ప్రభాతవార్త ఆగస్టు 15:**

వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రాయపర్తి మండలం మోరిపిరాల క్రాస్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం స్థానికులను, ప్రయాణికులను కలవరపరిచింది. వరంగల్ నుంచి ఖమ్మం వస్తున్న ఆర్టీసీ బస్సు , ఖమ్మం నుంచి వరంగల్ కి వెళ్తున్న లారీ ఎదురుదురుగా ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న 20 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం సంభవించిన వెంటనే అక్కడున్న ప్రయాణికులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు.సంఘటన విషయం తెలిసిన వెంటనే పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,వేగంగా స్పందించారు.రాయపర్తి మండల పోలీసు అధికారులకు ఫోన్ చేసి, తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాలని



ఆదేశించారు. అదే సమయంలో, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఫోన్ చేసి, గాయపడిన బాధితులను ఆసుపత్రులకు తరలించడంలో సహాయం చేయాలని సూచించారు.తరువాత స్వయంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని, పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. బస్సులో చిక్కుకున్న గాయపడిన ప్రయాణికులను సురక్షి తంగా బయటకు తీయడానికి అక్కడున్న పోలీసులు, స్థానికులు కలిసి కృషి చేశారు.గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిపై సమాచారం సేకరించిన ఎమ్మెల్యే, వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్, వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌లతో ఫోన్‌లో మాట్లాడారు. గాయపడిన వారికి అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించడంతో పాటు, అవసరమైతే అదనంగా 108 అంబులెన్స్ వాహనాలను సమకూర్చాలని ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు అత్యంత ప్రాధాన్యం. ఎక్కడ ప్రమాదం జరిగినా, ఎప్పుడు జరిగినా, తక్షణ చర్యలు తీసుకుని బాధితులకు సహాయం చేయడం ప్రజా ప్రతినిధుల కర్తవ్యం. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని అని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, వైద్య సిబ్బంది, పోలీసులు అందరూ కలిసి గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. బాధిత కుటుంబాలు, స్థానికులు ఈ వేగవంతమైన స్పందనకు ఎమ్మెల్యే , ఝాన్సి రాజేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఘటనతో మోరిపిరాల క్రాస్ పరిసర ప్రాంతం కొంతసేపు రవాణా అంతరాయం ఎదుర్కొంది. అనంతరం పోలీసులు వాహనాలను తొలగించి, రవాణా వ్యవస్థను పునరుద్ధరించారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఐనవోలు,ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు,ప్రభుత్వ,ప్రైవేట్ విద్యా సంస్థలతో పాటు పలు రాజకీయ పార్టీల,ఆయా సంఘాల నాయకులు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శు క్రవారం ఘనంగా జరుపుకున్నారు.తాసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం సంద ర్భంగా తాసిల్దార్ విక్రమ్ కుమా ర్ జాతీయ జెండాను ఆవిర్కించారు.రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ రాజ్ కుమార్,ఆర్ఐలు మల్లయ్య,రాణి,రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నర్మద జాతీయ పత కాన్ని ఎగరవేశారు.సూపర్డెంట్ రూపేష్,సిబ్బంది ఉన్నారు.పోలీస్ స్టేషన్ ఆవరణం లో ఎస్సై పస్తం శ్రీనివాస్ త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించారు.పోలీసు సిబ్బంది.శ్రీ మల్లికార్జున మండల సమైక్యలో (సెర్ప్) కార్యాలయం వద్ద



ఏపిఎం సురేష్ కుమా ర్ తో క లిసి ఎమ్మెస్ అధ్యక్షురాలు సుమలత జాతీయ జెండాను ఎగ ర వేశారు.సెర్ప్ సీసీలు ఎయ్యు,శంకరయ్య,ధనుంజయ,రమేష్,అనిల్,ఎ మ్మెస్ ఓబి రమాదేవి,మంజుల,వివో ఏలు పూల,నిర్మల,సిబ్బంది స్వరూ ప,అనుష,మానస ఉన్నారు.పీహెచ్ సి లో మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఎ గరవేశారు.రైతు వేదిక వద్ద ఏ వో సునీల్ కుమార్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు.ఏ ఈవోలు ఉన్నారు.శ్రీ మల్లికార్జు నస్వామి దేవాలయ ఆవరణం లో ఈవో అద్దంకి నాగేశ్వర్ రా వు జాతీయ జెండాను ఎగర వే శారు.ఆలయ జూనియర్ అసి స్టెంట్ అద్దంకి కిరణ్,అర్చకులు, సిబ్బంది ఉన్నారు.ఎఫ్ఎస్ సి ఎస్ నందనం కార్యాలయంలో సొసైటీ వైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు 79వ స్వాతంత్ర దినోత్సవంను పురస్కరించు కొని జాతీయ జెండాను ఎగుర వేశారు.అనంతరం సహకార సంఘాల పాలక వర్గాల పదవి కాలం పొడిగించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు నాగేశ్వర్ రావు,సీతక్క,శ్రీనివా స్ రెడ్డి,ఎంపీ కావ్య,ఎమ్మెల్యే నాగరాజు లకు కృతజ్ఞతలు తె లియజేస్తూ పాలాభిషేకం చేశా రు.సొసైటీ డైరెక్టర్లు,సిబ్బంది ఉన్నారు.అలాగే మండల వ్యా ప్తంగా గ్రామ పంచాయతీ కా ర్యాలయాల్లో కార్యదర్శులు, పంతిని గ్రామ వెటర్నరీ ఆస్పత్రి ఆవరణంలో డాక్టర్ శరత్ జాతీయ జెండాను ఆవిష్కరించా రు.కార్యక్రమంలో ఆయా శాఖ ల అధికారులు,సిబ్బంది పాల్గొ న్నారు.




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీ రాభిషేకం

**ధర్మసాగర్ ఆగస్టు15 (ప్రభాతవార్త):**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గం గడువును మరో 6 నెలలు పొడిగించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ధర్మసాగర్ పి ఎ సి ఎస్ చైర్మన్ డీసీసీబీ డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం క్షీ రాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ యాద కుమారస్వామి పాలకవర్గ సభ్యులు బొడ్డు లెనిన్ పోలుమారి విజయ బిల్లా అమరేందర్ రెడ్డి బేరే వీరయ్య పొట్లపల్లి కృష్ణారావు మాచర్ల కనుకరాజు చాడ విజయ వెంకట్రాంరెడ్డి మడికంటి రాజయ్య శామాల రమేష్ రెడ్డి జంగా వీరయ్య పి ఎ సి ఎస్ ధర్మసాగర్ సెక్రటరీ పింగిలి రాజిరెడ్డి ఆఫీస్ సిబ్బంది ఆవుల కుమారస్వామి బొడ్డు ప్రభుదేవ్ కలకోటి మురళీకృష్ణ బొడ్డు వివేక్ రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ధర్మసాగర్ ఆగస్టు 15 (ప్రభాతవార్త):**



ధర్మసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు ప్రభుత్వ కార్యాలయాలు రెవెన్యూ మండల ప్రజా పరిషత్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రక్షకభట విద్యుత్ కార్యాలయాలలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు ధర్మసాగర్ మండల తాహసిల్దార్ జి సదానందం ఎంపీడీవో అనిల్ కుమార్ డాక్టర్ బి అరుణ సీఐ ప్రవీణ్ కుమార్ ఎ ఇ జ్యోతిర్మయి నాథ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట ప్రభుత్వ కార్యాలయాల్లో ఎగిరిన త్రివర్ణ పతాకం

**శాయంపేట,ఆగస్టు 15,(ప్రభాతవార్త)**



శాయంపేట మండల కేంద్రంలో 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది.ఈ మేరకు శుక్రవారం మండల రెవెన్యూ, పోలీస్ స్టేషన్,మండల ప్రజా పరిషత్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్య, మండల వ్యవసాయ శాఖలకు సంబంధించిన ఆధికారులు తాహసిల్దార్ సత్యనారాయణ, పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు, ఎస్సై పరమేశ్,ఎంపీడీవో ఫణి చంద్ర,డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ సునీల్, గంగ జమున జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలితమే నేటి స్వతంత్ర దినోత్సవం వేడుకని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు చెందిన సిబ్బంది,విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## కమిషనరేట్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వరంగల్ క్రైం ఆగస్టు15 ప్రభాతవార్త

79వ 15 ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వరంగల్ పోలీస్ కమీషనరెట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అధికారులు, సిబ్బంది, చిన్నారులకు స్వీట్లను అందజేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్ రావు, సురేష్ కుమార్ తో పాటు ఏసీపీలు, ఆర్.ఐ లు, ఇన్స్ స్పెక్టర్లు, పరిపాలన విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



## పౌరులు తమ భాద్యతని సక్రమంగా నిర్వహించడమే అసలైన దేశభక్తి

### 79 వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి

హసన్ పర్తి ,15 ఆగస్టు,ప్రభాత వార్త



79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు హసన్పర్తి మండలం, పెంబర్తి, ఏకశిలా టెక్నో స్కూల్లో ఆనందోత్సా హాలతో జరుపుకున్నారు మాతృభూమి స్వేచ్ఛ కోసం, ప్రజల బాగు కోసం తమ జీవితాలను ధారపోసిన త్యాగధనులకు నివాళులర్పిస్తూ, స్వాతంత్ర భారత ప్రస్థానాన్ని ఒకసారి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఆకలి, అవిద్య, అనారోగ్యం, ఆదాయ అసమానతలు, కుల, మత, లింగ వివక్షలకు తావులేని నవ భారతాన్ని నిర్మించాలని భావి భారత పౌరులకు తెలిపారు. నైపుణ్యాలను వంటపట్టించలేని చదువులు, యువశక్తులను నిర్వీర్యం చేస్తాయని కావునవిద్యార్థులకు విద్యతో పాటు, వృత్తి నైపుణ్యాలను కూడా అందించాలని సూచించారు. సామాజిక, భావోద్వేగ అభివృద్ధి తో పాటు బతికేందుకు అనువైన, సంపూర్ణమైన చదువు ప్రస్తుత విద్యా విధానంలో అవసరమని. కాలం చెల్లిన విద్యా విధానాలను వదిలేసి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అధునాతన కోర్సులను పాఠశాల స్థాయి నుంచే విద్యా విధానంలో జోడించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్ గౌరు సువిజా రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ స్వర్ణ రాజ్, అకాడమిక్ ఇంచార్జ్ రాంప్రసాద్ తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## 79 వ స్వాతంత్ర్య వేడుకల్లో కార్పొరేటర్ రాజు

హన్మకొండ టౌన్,15 ఆగస్టు, ప్రభాత వార్త



79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 31 వ డివిజన్ న్యూ శాయంపేటలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు కార్పొరేటర్ క్యాంప్ ఆఫీసు లో జాతీయ జెండా ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం సాధించుటకు తమ జీవితాన్ని ఫణంగా పెట్టిన స్వాతంత్ర సమరయోధుల గురించి నేటి తరానికి చెప్పాలని అన్నారు. మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కమలమ్మ ను పరామర్శించిన ఉమెన్ రైట్స్ చైర్మన్ బుర్ర రమేష్

ప్రభాత వార్త ఎల్కతుర్తి..



మండలంలోని సూరారం గ్రామానికి చెందిన గుగులోత్ కమలమ్మ భర్త దేవయ్య ఇటీవల మృతిచెందగా కుటుంబాన్ని పరామర్శించిన ఉమెన్ రైట్స్ రాష్ట్ర చైర్మన్ బూర రమేష్ వారి ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి 23 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు దేవయ మృతి బాధాకరమని అన్నారు ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా చైర్మన్ ఆసిఫ్ డి కొమురయ్య కాగితాల నాగరాజు డివిజన్ చైర్మన్ చైర్మన్ కట్ట అంజలి విజయ వై మేరీ తోపాటు తిరుమల భాగ్య బొల్లారపు జ్యోతి కవిత లలిత తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గార్డ్ ఆఫ్ హానర్ కు దూరంగా పోలీసులు

### వరంగల్ తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

### గార్డ్ ఆఫ్ హానర్ ఇవ్వని మాట్టేవాడ పోలీసులుజాతీయ జెండాకు అందని పోలీస్ గౌరవ వందనంచర్చనీయంశంగా మారిన మట్టెవాడ పోలీసుల తీరు

వరంగల్ క్రైం ఆగస్టు15ప్రభాతవార్త



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వరంగల్ తహసిల్దార్ !! మేజిస్ట్రేట్ కార్యాలయంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ జెండాకు గౌరవ సూచకంగా గౌరవ వందనం సమర్పిస్తూ గార్డ్ ఆఫ్ హానర్ కు పోలీసు సిబ్బందిని పంపించాల్సి ఉంది. ప్రతిసారి లానే ఈ సంవత్సరం సదరు వరంగల్ తహశీల్దార్ కార్యాలయం నుండి, స్థానిక మట్టేవాడ పోలీసు స్టేషన్ కు రాత పూర్వకంగా సమాచారం ఇచ్చారు. శుక్రవారం జరిగిన జెండా వందనం కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఎవరు రాకపోవడం నగరంలో చర్చనీయంశంగా మారింది. జాతీయ జెండా వందన కార్యక్రమం, మండలస్థాయి ప్రభుత్వ మేజిస్ట్రేట్ కార్యాలయంలో జరుగుతున్న ప్రతిసారి లాగానే ఈ సారి కూడా పాల్గొని జెండా వందనం చేయాల్సి ఉండేది. పోలీసు అధికారులు సిబ్బందిని పంపించక పోవడంపై పలు కారణాలు వ్యక్తం అవుతున్నాయి. మండల స్థాయి మెజిస్ట్రేట్ హోదాలో జాతీయ జెండా ఎగురవేసిన కార్యక్రమంలో, పోలీసు సిబ్బంది పాల్గొనక పోవడం సరికాదనే వాదనలు వినిపిస్తున్నాయి. సమాచారం ఇచ్చామని రెవెన్యూ అధికారులు కమ్యూనికేషన్ గ్యాప్ పైనుండి పూర్తిస్థాయిలో సూచనలు అందలేదని పోలీస్ ఠాణాలో జెండా ఆవిష్కరణ తర్వాతే సిబ్బందిని బయటకు పంపుతామని పోలీసులు తెలపడం కోసమెరుపు. అధికారుల పనితీరుతో జాతీయ జెండాకు అవమానం జరిగిందనే విమర్శలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి.

## ఎల్కతుర్తి లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రభాత వార్త ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో 79వ స్వతంత్ర వేడుకలను ఆయా గ్రామపంచాయతీలలో కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్ విజయ్ కుమార్ తాసిల్దార్ కార్యాలయం సిఐ ఎస్ఐ కార్యాలయాలుము లో ప్రవీణ్ కుమార్ తోపాటు ప్రభుత్వ ప్రైవేటు అంగన్వాడి సెంటర్లలో స్వతంత్ర వేడుకలను జరుపుకొని జెండాలను ఆవిష్కరించారు




## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

భీమదేవరపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త:



మండల పరిధిలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం రోజున మండలకేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రాజేష్ జాతీయ పథకాన్ని ఎగురవేశారు. మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూరులో స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో వీరేశం జాతీయ పతాకాన్ని ఎగురవేయగా ఎం సి ఆర్ సి లో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల కేంద్రంలోనిసబ్ రిజిస్టర్ కిషన్ నాయక్, ముల్కనూర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయిబాబా, అన్ని ప్రభుత్వ కార్యాలయంలో, మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవస్థానంలో ఈవో కిషన్ రావు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అన్ని కార్యాలయాల సిబ్బంది అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామాధికారులు యువకులు తదితరులు పాల్గొన్నారు,

## స్వాతంత్రపు జెండా ఆవిష్కరించిన ఏసిపి ప్రశాంత్ రెడ్డి

భీమదేవరపల్లి ఆగస్టు 15 ప్రభాత వార్త:

పీవీ స్వగ్రామ వందలలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 79 అడుగుల స్తంభంపై జాతీయ జెండాను ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆవిష్కరించారు. శుక్రవారం రోజున పివి స్వగ్రామ వంగరలో పీవీ రంగారావు మెమోరియల్ బాలికల గురుకుల పాఠశాల లో పాఠశాల ప్రిన్సిపాల్ అఫ్రీన్, సార్లలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాజీపేట్ ఏసిపి పింగిలిప్రశాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు బహుమతులు ప్రధానం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ దేశస్థితిని గతిని మార్చిన చారితికుడు, ప్రపంచంలో మేధావుల్లో ఒకరైన పీవీ నరసింహారావు దేశ ఆర్థిక వ్యవస్థను మార్చి ప్రపంచ దేశంలోనే మూడవ ఆర్థిక దేశంగా నిలబెట్టిన మహానీయుడు పివి అని కొనియాడారు. పివి గడిపిన స్వగ్రామంలో విద్యను అభ్యసించడం అదృష్టమని అన్నారు. ఇటీవల జరిగిన తెల్గామాకు ప్రతీకారంలో జరిగిన యుద్ధంలో భారత సైనిక మహిళా మణులు ఖురేషియా, సోఫియా ఆపరేషన్ సింధూరిలో పాల్గొని విజయ గర్వంతో తిరిగి వచ్చారు. భారత మహిళా సైనికులే పూర్తిగా తీసుకొని మీకు నచ్చిన చదువును మీకు నచ్చిన ఉద్యోగాన్ని ఎంచుకోవాలని విద్యార్థులను కోరారు. పివి మేదస్సు లోచిన్న రేణువునని పివి గడ్డమీద పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ గుర్తుగా 79 అడుగుల స్తంభంపై జాతీయ జెండాను నిర్మాణానికి సహకరించిన దాతలను ఏసీపీ సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావడానికి సిఐ రమేష్ వంగర ఎస్సై దివ్య, ముల్కనూర్ఎస్సై సాయిబాబు, ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు అధ్యాపకులుప్రజా ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- అభివృద్ధి-సంక్షేమం ప్రభుత్వానికి రెండుకళ్లలాంటివి**

**- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ప్రజా ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల లాంటివని ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక ధర్మకంచ స్టేడియంలో అంగరంగ వైభవంగా జరిగాయి.ఈ వేడుకలకి ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరు కాగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్, ఆర్డీవో గోపిరామ్ తదితరులు స్వాగతం పలికారు.ముందుగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి ముఖ్య అతిధి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అందరూ జాతీయగీతం, తెలంగాణ గీతం ఆలపించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా జరుగుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును అలాగే సాధించిన ప్రగతిని ముఖ్య అతిథి తన సందేశం ద్వారా ప్రజలకు తెలియజేశారు.సందేశం అనంతరం లింగాలఘనపూర్, చౌడారం, ఘనపూర్ కేజీవీబీ విద్యార్థులు, సెయింట్‌పాల్ పాఠశాల సాంస్కృతిక కార్యక్రమాలు ఘనపూర్ జడ్పీహెచ్ఎస్, జనగామ ప్రభుత్వ హైస్కూల్ యోగాసనలు, యర్రగొల్లపహాడ్ ఎంపీహెస్ విద్యార్థుల కరాటే విన్యాసాలు అందరిని అలరించాయి.సాంస్కృతిక కార్యక్రమాల తరువాత377 ఎస్‌హెచ్‌జీ లకు 40.30 కోట్ల బ్యాంక్ లింకేజి రుణాలు, స్త్రీనిధి రుణాల కింద 43సంఘాలకు 5.73కోట్ల రుణాలను, ఉత్తమ ఉద్యోగులకు ముఖ్యఅతిధి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్ చేతుల మీదుగా ప్రశంస పత్రాల ప్రధానం నిర్వహించారు. మన జిల్లా మన నీరు కార్యక్రమంలో భాగస్వామ్యం అయి లక్ష్యాన్ని చేరుకున్న అధికారులకు అలాగే గత సంవత్సరం పదవతరగతి పరీక్షలలో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు అలాగే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల క్రీడా పోటిల్లో గెలుపొందిన వారికీ కూడా బహుమతులను అందచేశారు.చివరగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లని తిలకించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వివిధ శాఖ చెందిన జిల్లా స్థాయి అధికారులు, వారి సిబ్బంది, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు

జనగామ టౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త :



జనగామ జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ మలిదశ ఉద్యమ తొలిఅమరుడు కాసోజు శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు సంఘ అధ్యక్షులు దీగోజు సాంబాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధించుకుంటే మన బతుకులు మారుతాయనే ఆలోచనతో ఆత్మ బలిదానం చేసుకున్న తన ఆత్మకు శాంతి చేకూరాలంటే విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వం అన్ని రంగాలలో ఆదుకోవాలని అప్పుడే తన ఆత్మకు శాంతి కలుగుతుందని, ప్రభుత్వం ఉచిత పథకాలను తగ్గించి అర్హత కలిగిన ప్రతి పేదవాడికి విద్యా వైద్యం ఉచితంగా అందిస్తే సరిపోతుందని, అనవసరమైన ఉచిత పథకాలుపెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సిద్ధిరాములు, కోశాధికారి సాతెల్లి రాజు, యూత్ అధ్యక్షులు సరబోజు రాజు, చెల్లోజు నవీన్, సుత్తోజు వీరాచారి, కాసోజు సంతోష్, మద్దోజు గంగాభవాని, సంబోజు బ్రహ్మాచారి, బండ్ల మల్లేశం, సిద్దోజు రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెండాపండుగ

జనగామ టౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయంలో జనగామ జిల్లా కార్పెంటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు దీగోజు సాంబచారి 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొని జెండావిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు బత్తోజు సిద్ధిరాములు, కోశాధికారి సాతెల్లి రాజు, యూత్ అధ్యక్షులు సరబోజు రాజు, ప్రచార కార్యదర్శి చెల్లోజు నవీన్, సహాయ కార్యదర్శి సుత్తోజు వీరాచారి, మహిళా సంఘం అధ్యక్షురాలు గంగాభవాని, సంఘ సభ్యులు కాసోజు సంతోషి, మడిపోజు రాములు, సిద్దూజు, రమేష్, బండ్ల మల్లేశం, సంబోజు బ్రహ్మాచారి, పడకంటి చంద్రమౌళి, కాసాల నరసింహచారి తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బచ్చన్నపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త :



మండలంలోని పలు గ్రామాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలను రంగురంగు జెండాలతో శోభాయమానంగా తీర్చిదిద్దుకున్నారు. తహసీల్దారు కార్యాలయం ఎదురుగా తహసీల్దారు రామానుజాచారి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట మల్లికార్జున్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై హమీద్, ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం రవి, పశు వైద్య ఆసుపత్రిలో డాక్టర్ నాగప్రసాద్, సెంట్రల్ బ్యాంక్ ఎదుట మేనేజర్ గోపి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదుట మేనేజర్ గురుప్రీత్ సింగ్, విజయ పాల వినియోగదారుల కేంద్ర ఎదుట అధ్యక్షుడు బొమ్మన ఆంజనేయులు, ఎస్సీ హస్టల్ ఎదురుగా వార్డెన్ మహేందర్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ భారతీదేవి, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ గీత, ప్రభుత్వ పాఠశాలలో బి.వెంకట్ రెడ్డి, బచ్చన్నపేట గ్రామపంచాయతిలో పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు మహత్మచారి, బిజెపిపార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బంగారు మహేష్, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు గంధమల్ల నరేందర్ జాతీయ జెండా త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. విద్యార్థులకు, ప్రజలకు స్వీట్లు పంచారు. స్వాతంత్ర్య రావడానికి అమరులైన పలువురు స్వతంత్ర సమరయోధులను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని వారికి నివాళులర్పించారు.

## పల్లెల్లో రెపరెప లాడిన జాతీయజెండా

రఘునాథపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త :

79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. స్థానిక సిఐ కార్యాలయం వద్ద సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నరేష్ యాదవ్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఫణికిషోర్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్ జాతీయ జెండాలను ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. వివిధ గ్రామపంచాయతీ కార్యాలయల వద్ద గ్రామపంచాయతీ కార్యదర్శులు వివిధ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్, బిఆర్ఎస్ మండలనాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ జెండా ఎక్కడ చూసినా రెపరెపలాడింది. ఈ సందర్భంగా మండలంలో పనిచేస్తున్న వివిధ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ ఉత్తమ అవార్డులను అందజేశారు.




## కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు జనగామ ఆర్డీఓ గోపిరామ్ స్వాగతం పలికారు.అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం రాష్ట్ర గీతాలాపన జరిగింది. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాకోర్టు ఆవరణలో జెండావిష్కరించిన ప్రధాన న్యాయమూర్తి

జనగామ టౌన్, ఆగస్టు 15 ప్రభాతవార్త :



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జనగామ జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రధాని న్యాయమూర్తి బి.ప్రతిమ అక్కడ ఉన్న న్యాయవాదులు, కోర్టు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి 79సంవత్సరాలు అయ్యినదని, ప్రతి సంవత్సరం ఈరోజు స్వాతంత్రం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధులను గుర్తు చేసుకుంటూ ప్రతీఒక్కరూ ఈరోజును పండుగగా చేసుకోవాలన్నారు . అనంతరం కోర్టు ప్రాంగణంలో జరిగిన ఆటల పోటీ కార్యక్రమంలో మొదటి బహుమతి, రెండో బహుమతి, మూడవ బహుమతులను న్యాయవాదులకు కోర్టు సిబ్బందికి గెలుపొందిన వారికి అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ తోపాటు సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్, సీనియర్ సివిల్ జడ్జ సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ బి.శశి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దండబోయిన హరిప్రసాద్ యాదవ్, సీనియర్ అడ్వకేట్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, గవర్నమెంట్ లీడర్స్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, సెకండ్ క్లాస్ మ్యాజిస్ట్రేట్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు.

## స్వతంత్ర దినోత్సవ వేడుకలు

తరిగొప్పుల, ఆగస్టు 15 ప్రభాతవార్త :

స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో విద్యార్థులు వీధులలో ర్యాలీ నిర్వహించి జాతీయ గీతాలాపన చేశారు. ఎం ఆర్‌ఓ కార్యాలయంలో తహసీల్దార్ మొగుళ్ళ మహిపాల్ రెడ్డి, మండలాభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఓ దేవేందర్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ జి. శ్రీదేవి, పిఎమ్ శ్రీ ప్రభుత్వ బాలుర పాఠశాలలో హెచ్‌ఎం రవీందర్, కస్తూర్భా పాఠశాలలో ఎస్.ఓ సునీత, తదితర శాఖల అధికారులు, పలు పార్టీల అధ్యక్షులు, యువజన సంఘాలు త్రివర్ణ పతకాన్ని ఎగురవేసి దేశభక్తి చాటారు. స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన సమర యోధులను స్మరిస్తూ ఘన నివాళులు అర్పించారు.



# నల్లబెల్లి మండలానికి సేవా అవార్డు పంట

**నల్లబెల్లి, ఆగస్టు 15, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన స్థానికులతో పాటు మండలంలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగస్తులకు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని విశిష్ట సేవలు అందించినందుకు గాను ప్రభుత్వం గుర్తించి మంత్రులతో పాటు కలెక్టర్ల చేతుల మీదుగా అవార్డులను అందుకోవడంతో నల్లబెల్లి మండలానికి సేవ అవార్డుల పంట పండిందని మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. నల్లబెల్లి మండల తాసీల్దార్ ముప్పుకృష్ణ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్యశారద చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డును అందుకోగా ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న గంగాధర్‌తో పాటు స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు కొనసాగిస్తున్న కానిస్టేబుల్ వేణు సైతం విశిష్ట సేవా అవార్డు దక్కడంతో రాష్ట్ర మంత్రి జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా ఈ అవార్డుని అందుకున్నారు.



**-స్థానికులకు సైతం అవార్డుల పంట...** మండల కేంద్రానికి చెందిన ఎర్రల కిరణ్ సిద్దిపేట జిల్లా కేంద్రంలో సిఐగా విధులు కొనసాగిస్తూ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం విశిష్ట సేవలు అందించడంతో ఆ జిల్లా ఇన్చార్జి మంత్రి ప్రభాకర్‌తో పాటు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకోగా మండల కేంద్రానికి చెందిన గంగిశెట్టి చంద్రశేఖర్ జనగామ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ శాఖలో భూ నిర్వాసిత పరిహార విభాగంలో విధులు కొనసాగిస్తూ ఉత్తమ సేవా జిల్లా మంత్రితోపాటు కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. మండల కేంద్రానికి చెందిన పిట్టల శ్రీకాంత్ హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని వైద్య శాఖలో విధులు కొనసాగిస్తూ ఉత్తమ సేవా అవార్డును జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. మండల కేంద్రానికి చెందిన రాయరాకుల సంతోష్ సిద్దిపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ శాఖలో అధికారిగా విధులు కొనసాగిస్తూ విశిష్ట సేవలు అందించినందుకు గాను ఆ జిల్లా ఇన్చార్జి మంత్రితోపాటు కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డును అందుకోవడంతో మండల ప్రజలు అవార్డు గ్రహీతలకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేయడంతోపాటు సంతోషం వ్యక్తం చేశారు. మొత్తంగా నల్లబెల్లి మండలానికి చెందిన ఉద్యోగులు వివిధ శాఖల్లో పని చేస్తూ ఉత్తమ సేవా అవార్డుకు ఎంపికై అవార్డులు అందుకోవడంతో నల్లబెల్లి మండలానికి అవార్డుల పంట పండిందని పలువురు హర్షం వ్యక్తం చేశారు.




## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ

**చెన్నారావుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామం శివారు మాధవనగర్ కాలనీలో మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బియ్యం పంపిణీ చేశారు. ఇటీవల యువజన కాంగ్రెస్ నాయకులు పుటికల అఖిల్ తండ్రి పుటికల నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య 50కేజీల బియ్యాన్ని అందించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక, శ్రావణ్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పోతరాజు నర్సయ్య, దాసరి సాంబయ్య, డ్రైవర్ సంఘం అధ్యక్షులు మంచాల బాలరాజు, ఎస్సీ సెల్ నాయకులు కాలేపాక ఎల్లస్వామి, డాక్టర్ గాదె అశోక్, యూత్ నాయకులు సొరపు సాంబరాజు, జల్లే బాలకృష్ణ, దాసరి సదయ్య, మంచాల గణేష్, గాదే వాసు, సొరపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన 50 కుటుంబాలు

**నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన యువకులు ఆ పార్టీకి రాజీనామా చేసి సుమారుగా 50 కుటుంబాలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చేరిన వారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పారదర్శకమైన పాలనకు మద్దతు పలికారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నర్సంపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త**

79వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకొని డివిజన్ వ్యాప్తంగా శుక్రవారం ముువ్వెన్నల జెండా రెపరెపలాడింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలు, రాజకీయ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ జరిగాయి. ఈ సందర్భంగా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ ఉమారాణి, రెవెన్యూ కార్యాలయంలో తాసీల్దార్ రవిచందర్‌రెడ్డి, డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఏసీపి రవిందర్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కాటం భాస్కర్ జెండా ఎగురవేశారు. పోలీస్ స్టేషన్‌లో సీఐ రఘుపతిరెడ్డి, కాకతీయ మెడికల్ కళాశాలలో ప్రిన్సిపల్ మోహన్‌దాస్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ నరేష్ రెడ్డి ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలంయంలో పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ జెండా ఆవిష్కరించగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పాల్గొన్నారు. బిఆర్ఎస్ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ జెండా ఆవిష్కరించారు.

**-చెన్నారావుపేటలో :** చెన్నారావుపేట మండలంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకను పురస్కరించుకొని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఆలీ, పోలీస్



స్టేషన్‌లో ఎస్సై రాజేష్ రెడ్డి, మండల పరిషత్‌లో ఎంపిడిఓ శ్రీవాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సరోజ, వ్యవసాయ శాఖలో ఎఓ గోపాల్‌రెడ్డి, విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఏఈ జోగనాంద్, కస్తూర్బా గురుకులంలో ప్రిన్సిపల్ జ్యోతి, మోడల్ స్కూల్లో ప్రిన్సిపల్ చిట్టే జ్యోతి అలాగే చెన్నారావుపేట, అమీనాబాద్ సహకార సంఘాలలో చైర్మెన్లు చింతకింది వంశీ, మురహరి రవి, సిదార్థ గురుకులంలో కరస్పాడెంట్ కంది గోపాల్‌రెడ్డి, జాగృతి విద్యానికేతన్‌లో కరస్పాడెంట్ ఈగ సత్యనారాయణ జెండాలు ఎగురవేశారు. కాగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి కార్యాలయాల్లో అధ్యక్షులు సిద్దెన రమేష్, బాల్నే వెంకన్న, దామరోప్పుల శేఖర్, కోస వాడలో బిఆర్ఎస్ అధికార ప్రతినిధి కంది కృష్ణాచైతన్య రెడ్డి, వయోవృద్దుల సంఘంలో ప్రధాన కార్యదర్శి ములక సాంబయ్య(కవి) జెండాలు ఎగురవేశారు. అలాగే అన్ని ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయితీలు, ఆటో యూనియన్, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.

**-దుగ్గొండిలో.....:** మండలంలోని వివిధ గ్రామాల్లో 79వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాను రూరల్ సిఐ సాయిరమణ ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రాజేశ్వర్‌రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో డాక్టర్ లెక్కల అరుంధతి, ప్రశాంతి మహిళా సమైక్య భవనంలో ఏపిఎం రమేష్, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి మాధవి, ఎస్‌బిఐ బ్యాంకులో మేనేజర్ దాసునాయక్, పశువైద్య కార్యాలయంలో డాక్టర్ సోమేశ్వర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కిరణ్‌రాజ్, ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు, దుగ్గొండి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామాస్వామి, మల్లంపల్లి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు భద్రమ్మ, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ మంజుల, గిర్నిబావి మహాత్మ గాంధీ జ్యోతి బాపులే, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ ఓదెల మల్లయ్య, నాచినపల్లి హైస్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిలక్ష్మి, తిమ్మంపేట హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు మనోహర్, పిఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, నాచినపల్లి సొసైటీలో చైర్మన్ సుకినే రాజేశ్వర్‌రావ్, దుగ్గొండి సొసైటీలో చైర్మన్ భట్టు పైడియ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు.

**-నల్లబెల్లిలో.....:** 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం అంబరాన్ని అంటాయి. మండల కేంద్రంలోని తాసీల్దార్ ముప్పు కృష్ణ తాసీల్దార్ కార్యాలయం ఆవరణలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీడిఓ రవి, స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై వి. గోవర్ధన్, మదర్ థెరిస్సా మహిళా సమైక్య కార్యాలయం ఆవరణలో మండల సమైక్య అధ్యక్షురాలు జంగిలి మమత, స్థానిక మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మిట్టగడపల సాంబయ్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మొత్తంగా మండలంలోని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల కార్యాలయాల ఆవరణలో, వివిధ పార్టీ కార్యాలయాల ఆవరణలో, యువజన సంఘాలు, స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది.

**-నెక్కొండలో....:** 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలోని తహసీల్దార్ రాజుకుమార్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, పోలీస్ స్టేషన్లో ఎస్సై మహేందర్ రెడ్డి, మండల వ్యాప్తంగా జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.



# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**భూపాలపల్లి, ఆగస్టు15, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని భూపాలపల్లి ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి జాతీయ పతాకంను ఆవిష్కరించారు. సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ సంపత్‌రావు జాతీయ పతాకంపు ఎగురవేశారు. భూపాలపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్, అడిషినల్ కలెక్టర్ విజయలక్ష్మి జాతీయ పతాకంను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కమీషనరల్ బిర్రు శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ రజనీకర్, టెక్నికల్ ఆఫీసర్ మానస, మేనేజర్ సుభాస్, అకౌంట్స్ ఆఫీసర్ అశోక్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని కృష్ణాకాలనీ పద్మశాలీ పరపతి సంఘం ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు భాగవతం భిక్షపతి జాతీయ పతాకంను ఎగురవేయగా నాయకులు బీమనాదుని సత్యనారాయణ, ఎలగొండ రాజేంద్రప్రసాద్, అడ్డగట్ల శ్రీధర్, పాసికంటి శ్రీనివాస్, షేరు కుమారస్వామి, రమేష్ తదితరులు హాజరయ్యారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం బ్రాంచీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకంను బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆవిష్కరించగా నాయకులు కాగితపు సురేష్, రవితేజ, వెంకట్రాజం, సుంకరి గోవర్దన్ పాల్గొన్నారు. సుభాస్‌కాలనీ సుభాస్‌చంద్రబోస్,



మహాత్మగాంధీ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకంను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్ ఆవిష్కరించగా నాయకులు బట్టు రవి, కంబాల రాజయ్య, తాండ్ర హరీష్, సాగరాచారి, అనిల్, కార్తిక్, నాంపల్లికుమార్, నాగరాజు, రాజు, సంతోష్ పాల్గొన్నారు. పట్టణంలోని సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రసిడెంట్ సెగ్గం సిద్దూ జాతీయ పతాకంను ఆవిష్కరించగా నాయకులు కెక్కల శ్రీనివాస్, గంట దేవేందర్‌రెడ్డి, జాడి తిరుపతి, బట్టు శ్రీనివాస్, పెరుమాళ్ల చంద్రమౌళి, బడితెల స్వామి, కుంభం శ్రీనివాసరెడ్డి, గోగుల శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని ఐఎన్‌టియుసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మధుకర్‌రెడ్డి ఆద్వర్యంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు జాతీయ పతాకంను ఆవిష్కరించారు. సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) బ్రాంచీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ జండాను బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ వెలబోయిన సుజేందర్ ఆవిష్కరించగా ముఖ్య అతిధిగా కేంద్ర కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ హాజరు కాగా నాయకులు పొంద్రాల మల్లేష్, ఈర్ల సదానందం, అల్లం శ్రీనివాస్, రాజకుమార్, బర్ల నారాయణ, రఘుపతిరెడ్డి, ఒరం లక్ష్మణ్, పని రమేష్, శ్రావన్‌కుమార్, దామోదర్‌రావు, రవికుమార్, కడారి శంకర్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కట్టా రాంచంద్రమూర్తి జాతీయ పతాకంను ఆవిష్కరించగా కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పగడాల ఐలయ్య, నాయకులు గాధం పోచయ్య, లావుడ్యా రాంనాయక్, కట్ల రమణారెడ్డి, ఠాకూర్ విక్రం సింగ్, పుప్పాల రామారావు, పి నారాయణరెడ్డి, జూనుతుల రవీందర్‌రెడ్డి, బిక్కనూరి లక్ష్మణ్‌రావు, రామన్న, ధన్‌సింగ్, సత్యనారాయణరెడ్డి, అంజన్న, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు. ఏఐటియుసి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ పతాకంను సెక్రటరీ జనరల్ కొరిమి రాజ్‌కుమార్ ఆవిష్కరించగా నాయకులు మోటపలుకుల రమేష్, సుధాకర్‌రెడ్డి, చంద్రమౌళి, క్యాతరాజు సతీష్, మాతంగి రాంచందర్, కుడుదుల వెంకటేష్, సోత్కు ప్రవీణ్‌కుమార్, వేముల శ్రీకాంత్, నేరెళ్ల జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## విద్యుత్ షాక్ తో బాలికకు గాయాలు

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అపశృతి

**చిట్యాల, ఆగస్టు 15 ప్రభాతవార్త;**

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ధైనంపల్లి సిరి విద్యుత్తు షాకు కు గురయింది. వివరాలు ఇలా ఉన్నాయి బాలికల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ధైనంపల్లి సిరి మార్చి ఫాస్ట్ చేసేందుకు జాతీయ జెండాను తీసుకెళుతున్న క్రమంలో సమీపములో ఉన్న త్రీ ఫేజ్ విద్యుత్ వైర్లకు తగిలడంతో షాకు తగిలి గాయాలైనట్లు తెలిపారు. స్పందించిన ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి, సిబ్బంది స్పందించి , వెంటనే మండల కేంద్రంలోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు అత్యవసర చికిత్స కోసం వరంగల్లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలిక పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.



# ప్రభుత్వ రంగ సంస్థలకు మార్గదర్శకంగా నిలుస్తున్న సింగరేణి

**ప్రతి ఏటా లక్ష్యాలను అధిగమించి**

**అభివృద్ధి దిశగా పయనం**

**భూపాలపల్లి సింగరేణి**

**జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి**

**భూపాలపల్లి, ఆగస్టు15, ప్రభాతవార్త**

సింగరేణి సంస్థ ప్రతి ఏటా మెరుగైన ఫలితాలను సాధిస్తూ లక్ష్య సాధన దిశగా పునరంకితమవుతూ బొగ్గు ఉత్పత్తితో పాటు థర్మల్ విద్యుత్ ఉత్పత్తితో పాటు సౌర విద్యుత్‌లోను గణనీయమైన అభివృద్దిని సాధిస్తూ దేశంలోని ఇతర ప్రభుత్వ సంస్థలకు మార్గదర్శకంగా నిలుస్తూ ముందుకు నిలుస్తుందని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో జాతీయ పతాకంను జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం పలు డిపార్ట్‌మెంట్‌లలో గణనీయమైన సేవలను అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం సింగరేణి కమ్యూనిటి హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు సునిత రాజేశ్వర్‌రెడ్డి, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, సింగరేణి అధికారుల సంఘం ప్రతినిధి నజీర్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు చెందిన నాయకులు మోటపలుకుల రమేష్, బేతెల్లి మధుకర్‌రెడ్డి, షేక్ హుస్సేన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగరేణి సెక్యూరిటి విభాగం, ప్రవేట్ సెక్యూరిటి గార్డులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ ఇచ్చిన గౌరవ వందనంను స్వీకరించారు. ఈ సందర్భంగా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సింగరేణి కార్మిక కుటుంబాలకు, పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం నేతృత్వంలో సింగరేణి డైరెక్టర్ల పర్యవేక్షణలో



ప్రణాళిక బద్దంగా సింగరేణి సంస్థ అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. బొగ్గు ఉత్పత్తిలో దూసుకుపోతున్న సింగరేణి సంస్థ సోలార్ విద్యుత్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి 300 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయటం జరుగుతుందని, అక్టోబర్ నెల కల్లా 122 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌ల నిర్మాణం పూర్తి చేసి, జీయే థర్మల్, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ల ఏర్పాట్లపై ప్రణాళికలను సిద్ధం చేయబడుతుందన్నారు. ఈ ఏడాదిలో మొత్తం 504 మెగావాట్ల సోలార్ సామార్ధ్యంను సాధించే దిశగా అడుగులు వేస్తుందని వెల్లడించారు. సింగరేణి సంస్థ రామగుండంలో చేపట్టనున్న గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటు అవకాశాలపై సానుకూల నివేదిక వచ్చిన నేపధ్యంలో ప్లాంట్ నిర్మాణానికి అన్ని రకాల చర్యలు వేగంగా పూర్తి చేయటం జరుగుతుందని, ఈ ప్లాంట్ పూర్తి అయితే రోజుకు 5 టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి జరుగుతుందని, తద్వారా సింగరేణి సంస్థకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందన్నారు. ఓపెన్‌కాస్టు డంప్‌ల పైన విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు అధ్యయనం పూర్తి చేయటం జరిగిందని, మేడిపల్లి ఓపెన్‌కాస్టుతో పాటు ఇతర గనులలో పంప్‌డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్‌లను ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం జరిపి త్వరలో చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో 1500 మెగావాట్ల సోలార్ ప్లాంట్‌కు ఒప్పందం కుదిరిందని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో సంస్థ గణనీయంగా ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణా తదితర అంశాలలో గణనీయంగా వృద్ధి సాధించటం జరిగిందని ,రానున్న సంవత్సర కాలంలో సంస్థ వార్షిక లక్ష్యం 100 మిలియన్ టన్నులకు పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు 97 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు చేయగా, భూపాలపల్లి ఏరియాలో 78 శాతం ఉత్పత్తి జరిగిందని పేర్కొన్నారు. రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించుటకు రోజు వారి సగటున 14957 టన్నుల లక్ష్యంను నిర్దేశించామన్నారు. గైర్హాజర్ శాతంను తగ్గించటం కోసం నిరంతరం కౌన్సిలింగ్ నిర్వహించటం జరుగుతుందని, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా భూపాలపల్లి ఏరియాలో ఇప్పటి వరకు కారుణ్య నియామక ప్రక్రియలో భాగంగా 1468 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశామని వెల్లడించారు. భూపాలపల్లి ఏరియాలో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రేనింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు వివిధ కోర్సులలో 90 మందికి శిక్షణ ఇవ్వటం జరిగిందని, నిరుద్యోగులు శిక్షణ అనంతరం బ్యాంకుల రుణాలు పొంది స్వయం పొందే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది కూడా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించటం ద్వారా కార్మిక కుటుంబాలకు సైతం అనేక ప్రయోజనాలు కల్పించుటకు వీలు కలుగుతుందని జీఎం అభిప్రాయపడ్డారు.

**ఉత్తమ కార్మికులకు సన్మానం....**

ఈ ఏడాది భూపాలపల్లి ఏరియాలో ఉత్తమ కార్మికులుగా ఎంపికైన వారిని సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, సేవా అధ్యక్షురాలు సునిత రాజేశ్వర్‌రెడ్డి ఇతర అధికారులు శాలువా కప్పి సన్మానం చేశారు. కేటికే 1లో ఓవర్‌మెన్ కొలిపాక అజయ్, సపోర్ట్‌మెన్ సిద్ద సమ్మయ్య, కేటికే 5లో పంప్ ఆపరేటర్ ఎండి సర్వర్‌మియా, కోల్‌కట్టర్ బర్ల రవీందర్, కేటికే 6లో సపోర్ట్‌మెన్ నల్లాల ప్రభాకర్‌రెడ్డి, హాలర్ ఆపరేటర్ గేదెపు ధర్మయ్య, కేటికే 8లో ఫోర్‌మెన్ బండ అచ్యుత్‌రెడ్డి, కోల్‌కట్టర్ పందరి సారంగం, కేటికే ఓసీపీ 03లో హెడ్ ఓవర్‌మెన్ గండి నరేందర్, యాక్టింగ్ చైన్‌మెన్ ఆకుల మహేందర్, కేటికే ఓసీపీ 02లో హెడ్ ఓవర్‌మెన్ ఎండి సలీమ్, జనరల్ అసిస్టెంట్ బర్ల నారాయణ, ఉప్పల్ సీహెచ్‌పిలో మచ్చ శివకుమార్‌లను సన్మానం చేయగా, మెరిటోరియస్ స్టూడెంట్స్‌గా శ్రీ లక్ష్మి శివాణి, విజయలక్ష్మిలకు అవార్డులను ప్రదానం చేయటం జరిగింది. అనంతరం పలు పాఠశాలలకు చెందిన విద్యార్దులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో సింగరేణి అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# బహుజన చక్రవర్తి.. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్

**-ఎందరికో ఆదర్శమూర్తి**

**-నేడు మానుకోటలో విగ్రహావిష్కరణ**

**-పాల్గొననున్న ప్రముఖులు**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

దేశంలో మొట్టమొదటి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్. సర్వాయి పాపన్న గౌడ్ 18ఆగస్టు1650లో జనగామ జిల్లాలోని రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో నాగోని ధర్మన్నగౌడ్-సర్వమ్మ దంపతులకు జన్మించారు.

**బాల్యం:** సర్వాయి పాపన్న గౌడ్ చిన్ననాటి నుండి పశులను కాస్తూ నాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను గమనిస్తూ ఉండేవారు. గౌడ కులంలో జన్మించినా అన్ని కులాల వారితో స్నేహింగా ఉండేవారు. తన తల్లి కొరిక మేరకు తాటిచెట్లు ఎక్కి కల్లు గీసి కలవృత్తిని ఎంచుకున్నాడు. ఈ క్రమంలో నాడు గోల్కొండను పరిపాలిస్తున్న కుతుబ్‌షాహిలు అనేక రకాలుగా పన్నులు వసూలు చేసేవారు. గౌడకులం వారికి కూడా తాటిచెట్లకు పన్ను విదించారు. శిస్థు వసూలు చేసే క్రమంలో పాపన్న వద్ద తురష్క సైనికులు మందువాలోని కల్లు తాగి డబ్బులు ఇవ్వకుండా హేళన చేస్తూ వెళ్లేవారు. ఈ క్రమంలో తురష్క సైనికులు ఒకరోజు కల్లు తాగడానికి వచ్చిన సమయంలో పాపన్న స్నేహితుడు ధనరాసులు ఉన్న తాగి డబ్బులు ఇవ్వలేని నిరుపేద తురుష్క సైనికులు వెళ్లిపోవుటకు సిద్ధం అయ్యారా అని సరసంగా చమత్కారాలు వేయడంతో సైనికుల్లో ఒకరు లేచి అతన్ని తన్నుటకు కాలు ఎత్తాడు. అది చూసిన



పాపన్న కల్లుగీయడానికి ఉపయోగించే కత్తితో ఆ సైనికుడి మెడ నరికాడు. దీంతో సైనికులంతా పాపన్న మీదకు రావడంతో అతడు అందరిని అంతమొందించాడు. అప్పటి నుండి తురుష్క సైనికులు శిస్తు వసూలు చేసి తిరిగి వెళ్లేదారిలో పాపన్న అతని స్నేహితులతో తిరుబాట్లు ప్రారంభించాడు. ఈ తిరుగుబాటులో గుర్రాలు, ఆయుధాలు, డబ్బులను సమకూర్చుకొని పేదలకు సాయం చేస్తూ వచ్చాడు. అనతికాలంలోనే మూడువేల మంది సైనికులను తయారుచేసి జమిందార్ల భూములను పేదలకు పంచిపెట్టాడు.

**తిరుగుబాటు:**గోల్కొండ కోటపై బడుగుల జెండాను ఎగురవేయాలని ఆ దిశగా పోరాటాలను ప్రారంభించాడు. గెరిల్లా సైన్యాన్ని తయారుచేసుకొని మొగల్ సైన్యంపై దాడిచేసి 1675లో తన సొంత ఊరు ఖిలాషాపూర్‌ను రాజదానిగా చేసుకొని పరిపాలన సాగించాడు. ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడుతూ ఒక్కొ ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలను నిర్మించాడు. ఒక్కొ మెట్టు ఎక్కుతూ పెన్నెండువేల మంది సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాదీనపర్చుకొని ఏడు నెలల పాటు గోల్కొండ కోటను పరిపాలించాడు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లండన్‌లో ఉన్న కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ పాపన్న మహారజ్ చరిత్రను అధ్యయనం చేయించి పుస్తకాలను ముద్రించింది. బ్రిటిష్ ప్రభుత్వం లండన్‌లోని విక్టోరియా అండ్ ఆల్బర్ట్ మ్యూజియంలో సర్ధార్ సర్వాయి పాపన్న మహారాజ్ శాశ్వత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

**-నేడు సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ: చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్**



సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని మహబూబా బాద్ జిల్లా కేంద్రంలోని కురువిగేట్ సమీపంలో నేడు ఏర్పాటు చేయనున్నట్లు పాపన్నగౌడ్ విగ్రహ ప్రతిష్ట ప్రచార కమిటీ చైర్మన్ చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఫాతిమా హైస్కూల్ నుండి కురవి గేట్ వరకు భారీ బైక్‌ర్యాలీ నిర్వహింస్తున్నామన్నారు. విగ్రహా ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, రాష్ట్ర నాయకులు, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే మురళినాయక్, గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణ, ఆయా పార్టీల జిల్లా అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్, గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్నగౌడ్, గీత పనివారల సంఘం అధ్యక్షుడు బోమ్మగాని ప్రభాకర్‌గౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు అమరవేణి నర్సా గౌడ్, సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణకు జిల్లాలోని అన్ని గ్రామాల గౌడ కులస్థులు ప్రతి ఒక్కరు తమ ఇంటి పండుగగా భావించి తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**-జెండా ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ రాంచందర్‌నాయక్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

భారతదేశ 79వ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం మహబూబాబాద్ జిల్లాలోని జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్, జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్, అధనపు రెవెన్యూ కలెక్టర్ అనిల్‌కుమార్, ఎంపి పొరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లిపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్‌లు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంచందర్‌నాయక్ మాట్లాడుతూ గాంధీజి సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం





ఉగాది నుండి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించి 13వేల కోట్లతో 3.10కోట్ల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామన్నారు. జూలై 14నుండి రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డల పంపిణీ ప్రారంభించామన్నారు. రాష్ట్రంలోని 25.35లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణమాఫి చేసి దేశంలో కొత్త చరిత్రను రాశామన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా కింద 12వేల పెట్టుబడి సాయం ప్రకటించామన్నారు. గృహజ్యోతి పథకం కింద 200యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అక్రమార్కులను కట్టడి చేశామన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి కోసం ప్రభుత్వం టీజీ-ఐపాస్ ద్వారా ఆన్‌లైన్‌లో 30రోజుల్లోనే అన్ని అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రూ.15కోట్ల పెట్టుబడితో 206మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలోని 20ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 173హెల్త్ సబ్‌సెంటర్లు, ఒక పట్టణ ఆరోగ్య కేంద్రం, ఒక బస్తీ దావఖాన, రెండు కమ్యూనిటి హెల్త్ సెంటర్లు, ఒక టీచింగ్ ఆసుపత్రి, ఒక నర్సింగ్ కళాశాల ద్వారా ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 8ప్రీ మెట్రిక్ వసతి గృహాలు, 6బాలుర వసతి గృహాలు, 2బాలికల వసతిగృహాలు, 2బాలికల వసతిగృహాలు, మొత్తంగా 770మంది విద్యార్థులు ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటున్నారన్నారు. అదేవిధంగా ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, ఏకరూప దుస్తుల పంపిణీ, మధ్యాహ్న భోజనం, పాఠశాలల్లో ఉపాద్యాయుల ముఖ గుర్తింపు హాజరు విధానం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌళిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 32,447స్వయం సహాయక సంఘాలకు వడ్డీ రాయితీ కింద 34.07కోట్లు అందజేయడం జరిగిందన్నారు.

తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాదిస్తూ అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడుతూ లక్ష్యసాధనలో వడివడిగా అడుగులు వేస్తుందన్నారు. అనంతరం స్వతంత్ర్య సమరయోదులను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

**-ప్రశంసా పత్రాలు పంపిణీ:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలోన్ని అన్ని విభాగాల్లో వివిధా హోదాల్లో వారు చేసిన సేవలకు గాను ఉత్తమ అవార్డులను పంపిణీ చేశారు. జిల్లాలో అన్ని శాఖల్లో 139 ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.



## సబ్‌జైల్లో పంద్రాగస్టు వేడుకలు

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు15,ప్రభాతవార్త:**



స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం జిల్లా సబ్‌జైల్లో ఘనంగా నిర్వహించారు. జైలర్ మల్లెల శ్రీనివాసరావు జెండా ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య గొప్పదనాన్ని కొనియాడారు. ప్రతి పౌరుడు నేర, అవినీతి రహిత సమాజం కోసం కృషిచేయాలన్నారు. అందరూ చట్టాన్ని గౌరవించి రాజ్యాంగ విలువలు కాపాడాలన్నారు. కుల,మత విభేదాలు మరచి తమ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలన్నారు. అనంతరం ఖైదీలకు మిఠాయిలు పంచారు. సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, జైలు అధికారులు సదానిరంజన్, మహ్మద్ ఖలీల్, జవాన్లు, ఖైదీలు పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయంలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మహబూబాబాద్ టౌన్,ఆగస్టు15,ప్రభాతవార్త:**



స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా డీసీసీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళినాయక్‌లతో కలసి మాట్లాడారు. ఈ వేడుకల్లో పార్టీ జిల్లా, మండల నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ జెండా ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్య కోసం పోరాడిన మహానుబావుల త్యాగాలను స్మరించుకుంటూ దేశానికి తలమానికంగా మన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీర్చిదిద్దుకునే మహాయజ్ఞంలో అందరు కలసి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా, మండల నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

## నాన్‌గెజిటెడ్ యూనియన్ ఆధ్వర్యంలో స్వతంత్ర్య దినోత్సవం

**మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు15,ప్రభాతవార్త:**

తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫిసర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ వడ్డెబోయిన శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతోమంది త్యాగదనుల ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంపి నాగబ్రహ్మచారి, డిటి నాగరాజు, ట్రెజరర్ రోహిత్‌కుమార్, సునిల్ తదితరులు పాల్గొన్నారు.



# దుష్ట పాలన నుంచి విముక్తి కల్పించాం

**100 అడుగుల జాతీయ జెండా అవిష్కరణ**

**తొర్రూరు ఆగస్టు 15 ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ప్రభుత్వ దుష్ట పాలన నుంచి పాలకుర్తి ప్రజలకు విముక్తి కల్పించామని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 100 అడుగుల జాతీయ జెండాను ప్రతిష్టాపన నిర్మాణ, నిర్వహణ కమిటీ అధ్యక్షులు డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావుతో కలిసి ఝాన్సీ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వారికి స్వేచ్ఛ



స్వాతంత్ర్యాలు తీసుకు రావడంలో కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని మండలాలను ప్రగతి పతంలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన అభివృద్ధి ఆపబోమని స్పష్టం చేశారు. అనంతరం నితిన్ ఫౌండేషన్ లో వందేమాతరం డైరెక్టర్ రవీందర్ రావు ఆహ్వాన మేరకు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకట చారి, నాయకులు పెదగాని సోమయ్య, గంజి విజయపాల్ రెడ్డి, చాపల బాపురెడ్డి, మంగళపల్లి రామ చంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, కందాడి అశోక్ రెడ్డి, గుండాల నర్సయ్య, చెవిటి సధాకర్, ధరావత్ సోమన్న, నర్యాటి గజానంద్, జలకం శ్రీనివాస్, దొంగరి రేవతి శంకర్, అలువాల సోమయ్య, దేవేందర్ రెడ్డి, సోమిరెడ్డి, కుషాల్, రాజేష్ యాదవ్, మనోహర్, కృపాకర్ రాజు, బిజ్జాల అనిల్, మహేష్ యాదవ్, వెలుగు మహేశ్వరి, హేమంత్, పాల్గొన్నారు.




## పదవి కాలాన్నిపొడగించడం హర్షనీయం

**పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్**

**తొర్రూరు ఆగస్టు 15 ప్రభాతవార్త**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలాన్ని పొడగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట పిఎసిఎస్ పాలకవర్గ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ హరి ప్రసాద్ మాట్లాడుతూ....ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలలు పొడగించడంతో రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతులకు ఆర్థిక , ఆర్థికేతర ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక రుణాలు, బంగారం తాకట్టు, వాహన, ఇతర రుణాలు అందజేస్తున్నారని, అలాగే ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాల విక్రయాలు చేపడుతున్నామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రతీ సీజన్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు కె. జనార్దన్ రాజు, ఉపేందర్ రెడ్డి, టీకు నాయక్, బానోత్ వెంకన్న, బాలు నాయక్, పాపిరెడ్డి, అన్నపురం రవి, యనమల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు

**నరసింహుల పేట... ప్రభాతవార్త ఆగస్టు 15...**



నరసింహుల పేట మండలం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అధికారిగా ప్రశంస పత్రం అందుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచరణ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ అవార్డు తమ వృత్తికి ఇంకా బాధ్యత పెంచిందని తన ఎంపిక కుష్ చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నెల్లికుదురు, ఆగస్టు 15, ప్రభాతవార్త**

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కుమార్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ బాబు, విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ రాందాస్, నెల్లికుదురు సహకార బ్యాంకులో బ్యాంక్ చైర్మన్ కాసం లక్ష్మారెడ్డి, కస్తూర్బా పాఠశాలలో ప్రిన్సిపాల్ సుమలత, మండలంలో గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల కేంద్రంలో వివిధ పార్టీ కార్యాలయంలో ఆయా పార్టీల అధ్యక్షులు జాతీయ జెండాలను ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ ఓ పద్మ, ఆర్ ఐ రామకృష్ణ, ఏటీఎం నరేంద్ర కుమార్, వివిధ కార్యాలయాల్లో సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఇతరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**తొర్రూరు ఆగస్టు 15 ప్రభాత వార్త**



మండలంలోని వివిధ గ్రామాలతో పాటు డివిజన్ కేంద్రంలోని పలు పార్టీ కార్యాలయం, ప్రభుత్వ ప్రభుత్వ కార్యాలయం, కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి, బిఆర్ఎస్ ఆఫీసులో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, వ్యవసాయ మార్కెట్ లో ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఆర్డీవో ఆఫీసులో గణేష్, డీఎస్పీ ఆఫీస్ లో డిఎస్పి కృష్ణ కిషోర్, జూనియర్ సివిల్ కోర్టులో జడ్జి ధీరజ్ కుమార్, తహసిల్దార్ ఆఫీస్ లో తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ మున్సిపాలిటీలో కమిషనర్ శ్యాంసుందర్, పోలీస్ స్టేషన్ లో సీఐ గణేష్, పాల కేంద్రంలో చైర్మన్ రాసాల సమ్మయ్య, ఆర్టీసీ డిపోలో డిఎం పద్మావతి, కార్మిక శాఖ ఆఫీసులో ఆ శాఖ డివిజన్ అధికారి రవి, సగర తాపీ మేస్త్రి కార్మిక యూనియన్ అధ్యక్షుడు సోమ హరిప్రసాద్, వివిధ పార్టీల బాధ్యులు, కార్మిక సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయ సంఘాలు, మెకానిక్ యూనియన్, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

## డోర్నకల్ ఎస్సై గడ్డం ఉమకు ఉత్తమ సేవా అవార్డు

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో పంద్రాగస్టు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా డోర్నకల్ ఎస్సై ఉమయాదవ్ చేసిన సేవలకు గాను ప్రభుత్వ విప్ రామచందర్‌నాయక్, కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో, ఎస్పీ సుధీర్ రామ్‌నాద్ కేకేలు ఉత్తమ అవార్డును అందజేశారు.



## గ్రామ గ్రామాన రెపరెపలాడిన జాతీయ జెండా

**నరసింహుల పేట.. ప్రభాత వార్త.. ఆగస్టు 15..**



మండలంలో అన్ని అన్ని గ్రామాలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో 79వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాను ఘనంగా ఎగురవేశారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రమేష్ బాబు ఎంపీడీవో రాధిక పోలీస్ స్టేషన్లో ఎస్సై సురేష్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ సోంపేట రాము గౌడ్ వెటర్నరీ హాస్పిటల్ లో డాక్టర్ సామ్య గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఐకెపి కార్యాలయంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కడుదుల జ్యోతి అంబేద్కర్ కార్యాలయంలో ఎర్ర వెంకట్రాం నరసయ్య హై స్కూల్ హెడ్మాస్టర్ రామ్మోహన్రావు వ్యవసాయ కార్యాలయంలో ఏవో వినయ్ కుమార్ బిసి గురుకులంలో వార్డెన్ గంట భాస్కర్ ఎస్సీ గురుకుల వార్డెన్ యాలాద్రి సిపిఎస్ హెడ్మాస్టర్ కే శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండాను ఘనంగా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ ఆర్ ఐ అఖిల్ ఏపీఎం బానోతు రాములు తదితరులు పాల్గొన్నారు.




## ముువ్వన్నెల జెండాల రెపరెపలు

గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త



భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మండలంలో జాతీయ పతాకాలు రెపరెపలాడాయి. మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో జాతీయ జెండాలను ఎగురవేసి గౌరవ వందనం చేసారు. సామూహిక జాతీయగీతాలాపన చేసారు. ఈ క్రమంలో గూడూరులోని తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ నాగభవాని, మండల పరిషత్‌లో ఇంచార్జి ఎంపిడిఓ సత్యనారాయణ, పోలీస్‌స్టేషన్‌లో సిఐ సూర్యప్రకాష్, పిఆర్ సబ్‌డివిజన్ కార్యాలయంలో డిఇఇ రాంమూర్తి, వ్యవసాయ కార్యాలయంలో ఎఓ మాలిక్, పిఏసిఎస్‌లో చైర్మన్ చల్ల లింగారెడ్డి, పంచాయతి కార్యాలయంలో కార్యదర్శి అశోక్, అరవింద విద్యాలయంలో కరస్పాండెంట్ శ్రీనివాస్, ఐసిడిఎస్‌లో సిడిపిఓ నిలోఫర్‌అజ్మీలు జాతీయ పతాకాలను ఎగురవేయగా పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో, కూడళ్లలో ఏర్పాటు చేసిన పతాక వందన కార్యక్రమంలో ఐజెయు మండల అధ్యక్షుడు గుర్రపు యాకాంబ్రం, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో చిట్టె వెంకటేశ్వర్లు, జలగం సంపత్‌రావు, రాసమల్ల వెంకటేశ్వర్లు జాతీయ జెండాలను ఎగురువేసారు. మండల వ్యాప్తంగా పాఠశాలలు, పంచాయతి కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ జెండాలను ఎగురవేసారు. ఈ వేడుకల్లో అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు పాల్గొన్నారు.

## గూడూరువాసులకు ప్రశంసాపత్రాలు

గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త



రెండు వేరువేరు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న గూడూరుకు చెందిన ఇద్దరు వ్యక్తులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. మహబూబాబాద్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన జన్ను జంపయ్య, అదేవిధంగా తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా విభాగంలో కళాబృందం నాయకుడిగా విధులు నిర్వహిస్తున్న స్థానిక గుడివాడకు చెందిన మేర్గు రవీందర్‌గౌడ్‌లు తమ విధి నిర్వహణలో ప్రశంసనీయ సేవలు అందించినందుకు గాను శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శాసనసభ డిప్యూటీ స్పీకర్ రాంచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

## రాష్ట్ర మహాసభలకు తరలిరావాలి

గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త

ఈనెల 20 నుండి మూడు రోజుల పాటు మేడ్చల్‌లో జరగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభలకు మహబూబాబాద్ జిల్లా నుండి పెద్దెత్తున తరలిరావాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయసారధి విజ్ఞప్తి చేసారు. గూడూరులో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎన్నికల కమీషన్ బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నదని, బీహార్ రాష్ట్రంలో లక్ష ఓట్లు గల్లంతు కావడమే దీనికి నిదర్శనమని ఆరోపించారు. ఇసి అనుకూల ధోరణి కారణంగానే ఎక్కువ రాష్ట్రాల్లో బిజెపి అధికారంలోకి వస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మాలోతు రవీందర్, నరేష్ పాల్గొన్నారు.

## రెండు మండలాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

కొత్తగూడ ఆగస్టు 15 ప్రభాతవార్త



రెండు మండలాలకు కరెంట్ ఇబ్బందులు తొలిగించేలా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా 33 కెవి లైన్ ను అందుబాటులో తేవడం జరిగిందని సి,ఇ రాజు చౌహాన్ అన్నారు. గురువారం మండలం లోని సాదిరెడ్డి పల్లి లో 33 కెవి విద్యుత్ ను స్థానిక సబ్ స్టేషన్ కు అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు మంగళవారి పేట పీడర్ నుండి అదనంగా 33 కెవి విద్యుత్ లైన్ అందుబాటులో కి రావడంతో ఏజెన్సీ మండలలకు విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా ఉంటుందని అన్నారు. 33 కెవి విద్యుత్ లైన్ ద్వారా కొత్తగూడ గంగారం మండలలకు ఎంతో ఉపయోగకరం అని అన్నారు. ఆయన వెంట ఎస్ ఇ విజేందర్ రెడ్డి, డి ఇ ఆపరేషన్ విజయ్, డి ఇ కన్స్రక్షన్ సునీత , హోర్జి, ఏడిఇ ఆపరేషన్ కవిత, ఐలయ్య, ఏఇ ఆపరేషన్ సురేష్, ఏఇ కన్స్రక్షన్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందిని వేటాడిన వ్యక్తి పై కేసు నమోదు

కొత్తగూడ ఆగస్టు 15 ప్రభాత వార్త

అడవి పందిని వేటాడి మాంసాన్ని అమ్ముతున్న ఊటాయి గ్రామానికి చెందిన బాణోతు శ్రీకాంత్ అనే వ్యక్తిని అటవీ శాఖాధికారులు అదుపులోకి తీసుకుని, అతనిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వజహత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అడవి పంది మాంసాన్ని విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు రేంజ్ ఫారెస్ట్ అధికారులు మండల కేంద్రంలో మాంసాన్ని అమ్ముతున్న బానోత్ శ్రీకాంత్ ను రెడ్ హ్యాండ్ గా పట్టుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఈ వ్యక్తిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి మహబూబాబాద్ జిల్లా కోర్టులో హాజరు పర్చగా 14 రోజుల రిమాండ్ విధించడం జరిగిందన్నారు. ఆయన వెంట ఎఫ్ ఎస్ ఓ మోహన్, ఎఫ్ బీ ఓ సతీష్ , బేస్ క్యాప్ సిబ్బంది వున్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న వివిధ శాఖ ఉద్యోగులు

కొత్తగూడ ఆగస్టు 15 ప్రభాత వార్త



79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బెస్ట్ ఎంపీవో అవార్డులు అందుకున్న రామకృష్ణ , ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకన్న , మండల పరిషత్ అధికారి శ్రీకాంత్, గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహ వార్డెన్ సిద్ధబోయిన భాగ్యమ్మ లు ప్రశంస పత్రాలు అందుకున్నారు. కొత్తగూడ విద్యుత్ ఎ ఈ సురేష్ ఉత్తమ అవార్డు ను విద్యుత్ అధికారి చేతుల మీదుగా ఆందుకున్నారు.

## వాడవాడన ఎగిరిన మువ్వన్నెల జెండా

గంగారం,ఆగస్టు 15 ప్రభాతవార్త



79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం గంగారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు ప్రభుత్వ కార్యాలయాలు విద్యాలయాల్లో వివిధ పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు స్వతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని పలు పాఠశాలల్లో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు కొన్ని గ్రామాల్లో ఉపాధ్యాయులను ఆయా గ్రామాల పెద్ద మనుషులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పలువురు అధికారులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు

## అటవీశాఖ బీట్ అధికారికి ప్రశంసాపత్రం

గంగారం ఆగస్టు,15 ప్రభాతవార్త



గంగారం అటవీశాఖ బీట్ అధికారి కుడుముల రాంబాబు ఆ ప్రాంత ప్రజలకు అందిస్తున్న ఉత్తమ సేవలకు గాను ప్రభుత్వం నుండి ప్రశంసాపత్రం అందుకున్నాడు ఈ మేరకు శుక్రవారం అటవీశాఖ కార్యాలయం హన్మకొండ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్బంగా ,భద్రాద్రి కొత్తగూడెం సిసిఎఫ్ బీమా నాయక్ చేతుల మీదగా బీట్ అధికారి రాంబాబు ఈ ప్రశంసాపత్రం అందుకున్నారు.ప్రశంసాపత్రం అందుకున్న రాంబాబును అటవీశాఖ అధికారులతో పాటు మండల ప్రజలు అభినందించారు

## ఊరు రా..వీధి వీధిన తలెత్తుకునేలా తిరంగు పతాకం

కొత్తగూడ ఆగస్టు 15 ప్రభాత వార్త




79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఊరు రా..వీధి వీధినా.. తలెత్తుకునేలా తిరంగు జాతీయ పతాకాన్ని ఎత్తారు. ముందుగా మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజు, జవహర్ లాల్ నెహ్రూ యువజన సంఘం వద్ద అధ్యక్షులు మల్లెల రణధీర్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం స్థలం వద్ద మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య , బియ్యాల జనార్ధన్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రోజా రాణి, మండల విద్యా వనరుల కార్యాలయంలో ఎం ఈ ఓ లక్షీ ్మనారాయణ, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజకుమార్, రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మురళి, స్థానిక గ్రామపంచాయతీలో కార్యదర్శి సుమన్ , ఏ టి డబ్ల్యు ఓ కార్యాలయంలో భాస్కర్, గిరిజన బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం ఆదిలక్షి ్మ, గిరిజన బాలుర స్పోర్ట్స్ పాఠశాలలో హెచ్ఎం సారయ్య, అటవీ శాఖ కార్యాలయంలో వజహత్, ముసలమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అప్సర్, గ్రంథాలయంలో వజ్ర రమేష్ , ఎంపీ యుపిఎస్ పాఠశాలలో హెచ్ఎం లలిత, గిరిజన బాలికల గురుకుల ఆశ్రమ కళాశాల, పాఠశాలల లో ప్రిన్సిపల్ కల్పన, గిరిజన బాలుర వసతి గృహంలో కర్ణాకర్ , బిజెపి పార్టీ గద్దె వద్ద మండల అధ్యక్షులు యాదగిరి మురళి జెండా పండుగను ఘనంగా నిర్వహించారు.

## మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్రం

**టి బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**శ్రమశక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్**

ధర్మసాగర్ ఆగస్టు 15 (ప్రభాతవార్త):

ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి గ్రామంలో 79వ స్వసంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఎస్ సి బి సి కాలనీలో తాటికాయల గణేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ భవన నిర్మాణ రంగ కార్మిక సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి శ్రమ శక్తి అవార్డు గ్రహీత గిన్నారపు మహేందర్ విచ్చేసి మాట్లాడుతూ ఆగస్టు 15న మనందరికి జండా పండుగ అని మనం అందరము ఈ పండుగను జరుపుకుంటున్నామంటే ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలితమేనని 1947 సం ఆగస్టు15వ తేదీన ఎందరో మహనీయులు బ్రిటిష్ వారి తో పోరాడి బ్రిటిష్ తెల్ల దొరలను తరిమి కొట్టి మనకు స్వాతంత్రం తెచ్చిన రోజును మనము దేశ వ్యాప్తంగా గొప్ప పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు.

# రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు

**-విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తున్నాం**

**-రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్**



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

ప్రజలు ఇచ్చిన శక్తి, సామర్థ్యాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు.. విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తున్నామని రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా మైదానంలో జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన పోలీస్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బ్రిటీష్ బానిస సంకెళ్ల తెంచి స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న ఈ రోజు మనందరికీ పండుగ రోజని, మన దేశ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి సగర్వంగా మువ్వన్నెల జెండా ఎగరేసిన ఈ రోజు దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని అన్నారు. ఈ రోజు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యం ఎందరో మహనీయుల త్యాగ ఫలమని, సుధీర్ఘ పోరాటాల ఫలితం ఈ స్వాతంత్ర్యం అన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలకు వెలకట్టలేని బహుమతి ఈ స్వాతంత్ర్యం, అటువంటి మహనీయులందరి త్యాగాలను స్మరించుకుంటూ జిల్లా ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో అసువులు బాసిన మహనీయుల స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్2047 విజన్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించినట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అటవీ అధికారి నవీన్ రెడ్డి,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీవో రవి, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేనివి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్పీ మాట్లాడుతూ..జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. "బ్రిటీష్ పాలన నుండి మనకు స్వాతంత్రం లభించి నేటితో 78 ఏళ్ల పూర్తి చేసుకుందని, ఈ సుదీర్ఘ ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించిందన్నారు. ఈ శుభ సందర్భంలో మన స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప త్యాగాలను మనం తప్పకుండా గుర్తు చేసుకోవాలని ఎస్పీ అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో శాంతి భద్రతల ప్రాముఖ్యత ముఖ్యమని "పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యత, నిబద్ధతతో పనిచేయాలనీ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలనీ, ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత లభిస్తుందనీ, అలాగే "భారతీయులుగా జన్మించినందుకు మనమందరం గర్వపడాలనీ ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలి" అని ఎస్పీ కిరణ్ ఖరే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ ఏ. నరేష్ కుమార్, భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, డీఎస్పీ నారాయణ నాయక్, డిపిఓ ఏవో వసిమ్ ఫర్హాన, జిల్లా పరిధిలోని ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటి కల్లా హామీలన్నీ పూర్తి

**వరంగల్ గ్రేటర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు**

**హన్మకొండ బ్యూరో.ఆగష్టు 15**



గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్, జాతిపిత గాంధీజీ చిత్రపటాలకు నివాళులర్పించి జాతీయ జెండా ఆవిష్కరించి, అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడారు.డిసెంబర్ కల్లా హామీలన్నీ అమలు చేస్తాం అని అన్నారు.ప్రతీ జర్నలిస్టు, వారి కుటుంబ సంక్షేమం కోసం పాటుపడుతున్నాం. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా గౌరవ సభ్యులకు ఇన్సూరెన్స్ లు చేయించిన ఘనత మా కమిటీదే.జర్నలిస్టుల చిరకాల వాంఛను తీర్చేది మేమే అన్నారు.15 రోజుల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గారి విగ్రహాన్ని నెలకొల్పుతాం. అనారోగ్యంతో బాధపడుతున్న 100 మందికి పైగా జర్నలిస్టులకు వ్యక్తిగత సాయం చేసిన చరిత్ర మా కమిటీదే.10 రోజుల్లో సభ్యులకు ప్రైవేట్ లో ఇళ్ల స్థలాల విధివిధానాలు త్వరలో తెలియజేస్తాం అన్నారు.మీడియా అకాడమీ ఛైర్మన్ కే శ్రీనివాస రెడ్డి,ఐ జె యూ రాష్ట్ర అధ్యక్షులు కే విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, రాష్ట్ర హౌసింగ్ అండ్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ ల సలహాలు, సూచనలతో హామీల అమలుకు ప్రణాళిక చేసినట్లు తెలిపారు.స్వాతంత్ర్య వేడుకలలో ప్రకటించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య.గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ గౌరవ సభ్యులకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్య అన్నారు. సభ్యులకు మేలు చేస్తున్న క్రమంలో వచ్చే అడ్డంకులను అధిగమిస్తామని, కొందరు చేసే చిల్లర ప్రయత్నాలను పట్టించుకోబోమని చెప్పారు. డిసెంబర్ లోగా అన్ని హామీలను పూర్తిచేసి తమ చిత్తశుద్ధిని నిరూపించుకుంటామని అన్నారు. జర్నలిస్టులకు మేలు చేస్తున్న క్రమంలో అన్ని యూనియన్లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పనుల చేస్తున్నప్పుడు ఏదైనా పొరపాటు జరిగితే తమ దృష్టికి తీసుకువస్తే దానిని సరిచేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. సభ్యులకు ఏ సందేహం ఉన్నా నేరుగా వచ్చి తీర్చుకొమ్మని కోరారు.క్లబ్ డబ్బుల ఒక్కపైసా దుర్వినియోగం చేసే ప్రసక్తేలేదని, అదే సమయంలో క్లబ్ లో నిధుల దుర్వినియోగం చేసిన వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదని పేర్కొన్నారు.ఉపాధ్యక్షులు గొకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపెల్లి దుర్గాప్రసాద్,అల్లం రాజేష్ వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ సభ్యులు శ్రీకాంత్, అంజనేయులు,నయీంపాషా,మంచాల రాజు లతోపాటుగా కార్యక్రమంలో ఐ జె యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు గడ్డం కేశవమూర్తి, నేతలు తోట సుధాకర్, బుచ్చిరెడ్డి, సోమనర్సయ్య, చారి,సమద్,అశోక్, ధనుంజయ, రాజేంద్రప్రసాద్, రవి, శోభన్, యువరాజు, రమేశ్, వేణు, ప్రశాంత్, విజయభాస్కర్, కుమారస్వామి,ప్రదీప్ రాజ్, శ్రీకిషన్, ఉస్మాన్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ పై కేసునమోదు

**వరంగల్ క్రైం ఆగష్టు 15 ప్రభాతవార్త**



వరంగల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు తుమ్మ శ్రీధర్ రెడ్డి పై సుబేధారి పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయ్యింది. సీనియర్ జర్నలిస్టు కంకణాల సంతోష్ పై సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు పోస్ట్ చేసిన కారణంగా నమోదు చేసినట్లు సమాచారం. సుబేధారి ఇన్స్పెక్టర్ రంజిత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వాట్సప్ గ్రూపులో పోస్టులు పెట్టి 486 మంది సభ్యులలో అవమానించి కించ పరిస్తు మానసికంగా వేధించిన సీనియర్ జర్నలిస్ట్ తుమ్మ శ్రీధర్ రెడ్డి పై కేసు నమోదు చేశారు. దళిత జర్నలిస్ట్ కంకణాల సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఎస్సీ ఎస్టీ నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు.

# భర్త ఆనవాయితిని కొనసాగిస్తున్న భార్య

**గూడూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త**



ప్రతి జాతీయ పండుగకు తన ఇంటిముందు స్వంతంగా జాతీయ జెండాను ఎగురవేసిన వ్యక్తి మరణం తర్వాత అతని భార్య కూడా ఆ ఆనవాయితిని కొనసాగిస్తున్న సంఘటన మండలంలోని సీతానాగారం గ్రామంలో నెలకొంది. ఆ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ధీకొండ కృష్ణమూర్తి గత అనేక సంవత్సరాల నుండి తన ఇంటి ముందు జెండా గద్దెను నిర్మించుకొని స్వాతంత్ర్య, గణతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ జెండాను ఎగురువేసి తన దేశభక్తిని చాటుకునేవాడు. కాగా గత సంవత్సరం ఆయన మరణం తర్వాత ఆ ఆనవాయితిని పోగొట్టకుండా వృద్దురాలైన అతని భార్య రాధమ్మ తమ ఇంటిముందు జాతీయ జెండాను ఎగురవేస్తున్నది. ఈమేరకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం కూడా తన స్వంత ఖర్చుతో జాతీయజెండా ఎగురవేసి ఈ వేడుక నిర్వహించింది. జాతీయ పండుగలను గౌరవిస్తూ భర్త సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్న రాధమ్మను గ్రామస్తులు అభినందించారు.

# గాంధేయ మార్గంలోనే కేసీఆర్ తెలంగాణ సాధించారు

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్**

**ఆగస్టు 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు శుక్రవారం రోజున 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు. మొదట భారతమాత, మహాత్మా గాంధీజీ, డా.బీఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాలకు పూలమాలలు వేశారు.తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు.అనంతరం జాతీయ జెండాను దాస్యం వినయ్ భాస్కర్ ఎగరవేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూదేశ స్వాతంత్ర్య కోసం అసువుబాసిన స్వతంత్ర సమరయోధులందరకీ కృతజ్ఞతలు, భారత మాతకు స్వేచ్ఛావాయువులు అందించేందుకు మహాత్మా గాంధీజీ శాంతి మార్గంలో పోరాడారని కొనియాడారు.సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు, చంద్రశేఖర్ అజాద్ వంటి ఎందరో ప్రాణాలను లెక్కచేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని అన్నారు.దేశ స్వతంత్రం ఎందరో పోరాట ఫలితం, దేశాభివృద్ధిలో యువత భాగం కావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ స్వరాష్ట్రాన్ని కేసీఆర్ గారు గాంధీజీ చూపిన అహింసా మార్గంలో సాధించారని అన్నారు.సాధించిన తెలంగాణను 10 ఏండ్లలో దేశంలోనే అగ్రభాగాన నిలిపిన ఘనత కేసీఆర్ గారికే దక్కుతుంది, 20 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సమాజాన్ని మోసం చేసిందని విమర్శించారు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు వరద సహాయక చర్యల్లో పార్టీ శ్రేణులు పాల్గొన్నామని అన్నారు.పేదలకు పార్టీ కార్యాలయం, గులాబీ శ్రేణులు అండగా ఉంటారని తెలిపారు.కార్యక్రమం లో కుడా మాజీ ఛైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్ రావు, నల్ల స్వరూప రాణి రెడ్డి, ఇమ్మడి లోహిత రాజు, చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, మేకల బాబు రావు, కుసుమ లక్ష్మీ ్మనారాయణ, జోరిక రమేష్, నాయకులు జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, రవీందర్ రావు, డివిజన్ అధ్యక్షులు చందర్, సదాంత్, చిన్న, కనకరాజు, ఖలీల్, అనిల్, సుహాస్, శ్రీనివాస్, విక్రమ్, కోటేశ్వర్ రావు, రాజు, శివ కుమార్, నాయకులు బచ్చు అనిల్, సృజన్, వినీల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులు మరింత బాధ్యతను పెంచాయి

**- సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి**

రఘునాథపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త :



పోలీస్‌శాఖలో విశేషమైన సేవలు అందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం 79స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సభలో ఉత్తమ అవార్డులను అందజేశారు. ఈసందర్భంగా జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి తనదైన శైలిలో పోలీసుశాఖలో సేవలు అందించడంతోపాటు సైబర్ నేరాలను అరికట్టేందుకు కృషి చేసినందుకు అవార్డును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తనకు అవార్డు రావడానికి తమ సిబ్బంది సహకరించిందని, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య

బచ్చన్నపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త :



మంచిగా చదువుకొని మంచిగా ఉండు అని తండ్రి మందలించినందుకు కొడుకు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని లింగంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. లింగంపల్లి గ్రామానికి చెందిన మేడబోయిన మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతని చిన్న కుమారుడు మెడబోయిన సాయి వర్ధన్ (20) హైదరాబాదులో హోటల్ మేనేజ్మెంట్ కోర్సు చేస్తున్నాడు. గురువారం సాయంత్రం తన కుమారుడు సరిగా చదవడం లేదని తండ్రి మందలించడంతో తండ్రితో గొడవపడి అదే విషయాన్ని మనసులో పెట్టుకొని ఇంటిలో నుంచి వెళ్లిపోయాడని, క్షణికావేశానకి గురైన సాయివర్ధన్ అతని బావి దగ్గర చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా, సాయివర్ధన్ మరణంపై ఎటువంటి అనుమానం లేదని చేసిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి ఎస్ఐ హమీద్ చేరుకొని కేసు నమోదు చేసి దార్యప్తు చేస్తున్నారు.

## బయ్యారంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**-గ్రామగ్రామాన రెపరెపలాడిన మువ్వన్నెల జెండా**

బయ్యారం,ఆగస్టు15,ప్రభాతవార్త:

స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలు అర్పించి దేశం కోసం పోరాడి స్వాతంత్ర్యాన్ని సిద్దించారని మండల తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో విజయలక్ష్మి, పోలీస్ స్టేషన్‌లో సిఐ రవికుమార్, బిజెపి పార్టీ కార్యాలయంలో నాయిని శ్రీనివాస్, సొసైటీ కార్యాలయంలో మూల మధుకర్‌రెడ్డి, గంధంపల్లి సబ్‌స్టేషన్‌లో ఏఈ సుమన్, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ విజయ్‌కుమార్, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎంఈవో దేవేంద్రచారి, యూనాని వైద్యశాలలో డాక్టర్ శంకర్, మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలోఎస్సై తిరుపతి, తుమ్మల శ్రీనివాస్, ఊకె రామ్మూర్తి, కురియాల చంద్రయ్య, రామారావు, క్రాంతి, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఆర్డివో కృష్ణవేణి**

బయ్యారం,ఆగస్టు15,ప్రభాతవార్త:



రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ ఆర్డివో కృష్ణవేణి సూచించారు. శుక్రవారం మండలంలోని సంతులపోడు తండా నుండి వ్యవసాయ భూములకు వెళ్లే లెవల్ బ్రిడ్జి, బయ్యారం పెద్దచెరువు అలుగు, నామాలపాడు లోలెవల్ బ్రిడ్జి ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాల్లోని చెరువులు, వాగుల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అటువైపుగా వెళ్లోద్దన్నారు. చేపల వేటకు వెళ్లోద్దని జలరులకు సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, విద్యుత్ స్థంభాలు తాకవద్దని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివాసం ఉండకూడదన్నారు. మూడు రోజుల పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆమె వెంట తహశీల్దారు నాగరాజు, ఎంపిడివో విజయలక్ష్మి, ఆర్.ఐ సందీప్, పంచాయతీ సెక్రటరీ సంగీత, ప్రసాద్, సాయి, వెంకన్న ఉన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**-గార్లలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**

గార్ల,ఆగస్టు15,ప్రభాతవార్త:



గార్ల మండలంలో 79వ సంతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో మేనేజర్, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో మంగమ్మ, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రియాజ్‌పాషా, పిఎసిఎస్‌లో చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు శారద, పశువైద్యశాలలో డాక్టర్ సురేష్‌కుమార్, విద్యుత్‌శాఖ కార్యాలయంలో మహేందర్ బాబు, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో దనియాకుల రామారావు, జయశంకర్ విగ్రహం వద్ద గంగావత్ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కృష్ణగౌడ్, టిడిపి కార్యాలయంలో కృష్ణారెడ్డి, ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్, పాఠశాలల్లో హెడ్మాస్టార్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సంజీవ్, కిషన్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, తారకరామారావు, బన్సిలాల్, వెంకట్‌లాల్, శ్రీనివాస్, హతిరాం, రాజశేఖర్, రాము, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర

రేగొండ ఆగస్టు 15 ప్రభాతవార్త :

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుక్రవారం సాయంత్రం పరామర్శించారు. మండలంలోని కోటంచ గ్రామానికి చెందిన మూల సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబసభ్యులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించి ఓదార్చారు. మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ పబ్బ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఎర్రబెల్లి రవీందర్ రావు, యూత్ నాయకులు సుద్దాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

రేగొండ ఆగస్టు 15 ప్రభాతవార్త :



మండలంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారు శ్వేతారావు మూడు రంగుల జెండాను ఎగరవేసి స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎన్ సందీప్ కుమార్ మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావ్ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హిమా బిందు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, బిజెపి మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్ లు వేరువేరుగా ఆయా పార్టీల కార్యాలయాలలో మూడు రంగుల జెండాను ఎగరవేసి ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి సెంటర్లలో అంగన్వాడీ కార్యకర్తలు, గ్రంథాలయంలో గ్రంథాలయ కార్యదర్శి మువ్వన్నెల జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకుల పాఠశాలలో మువ్వన్నెల జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. పాఠశాలల విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవాన్ని సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మండలంలోని పలు గ్రామాల్లో యువజన సంఘాల నాయకులు జెండాలను ఎగురవేశారు. గోరికొత్తపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఎస్సై దివ్య, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లక్ష్మీ మ్రరాజయ్య త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వతంత్రం కోసం త్యాగని రీతితో ఎందరో అమరవీరులు దేశభక్తులు చేసిన ఆత్మార్పణలు మహాత్మాతమైనవని అధికారులు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఆవిష్కరణలో అపస్పృతి

**తహసిల్దార్ కార్యాలయంలో ఘటన. ..తెగిన జండా దారం... దించిన జెండా....!?**

చిట్యాల, ఆగస్టు 15 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య ఉత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణలో అపశృతి చోటు చేసుకుంది. తహసిల్దార్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటలకు ఆవిష్కరించాల్సిన జాతీయ జెండాను తహసిల్దార్ ఇమామ్ భాషా షేక్ జాతీయ జెండాను ఆవిష్కరించేందుకు ఉపక్రమించారు. జెండా ఆవిష్కరణ సమయంలో జెండా దారం తెగి జాతీయ జెండా కింద పడింది. పరిస్థితిని గమనించిన అక్కడి నిర్వహణకులు అపశృతిని గమనించి, జెండాను పూర్తిగా కిందికి దింపి జాతీయ జెండాను సరి చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు అగౌరవం కలగడం రెండవసారి కావడంతో మండల ప్రజా ప్రతినిధులు, అధికారు లు, ప్రజలు నివ్వెర పోతున్నారు.



## మృతి చెందిన చిన్నారి జ్ఞాపకార్థ

### అంగన్వాడి సెంటర్ కు పలు పరికరాలు బహుకర

రేగొండ ఆగస్టు 15 ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన తడక శ్రీకాంత్ రమ్య ల కూతురు దక్షి న్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా శుక్రవారం చిన్నారి దక్షి న్య గౌడ్ తల్లిదండ్రులు ఆమె జ్ఞాపకార్థం పలు పరికరాలను స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడీ కేంద్రంకి బహుకరించారు. ఒకటవ అంగన్వాడి టీచర్ మాదగాని సుజాతకు చిన్నారి తల్లిదండ్రులు రమ్య శ్రీకాంత్ లు పది కుర్చీలు, పది ప్లేట్స్, పది గ్లాసులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చిట్యాల, ఆగస్టు 15 ప్రభాతవార్త :



మండలంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ , ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ వాల్య నాయక్, మార్కెట్ యార్డులో వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, సివిల్ ఆస్పత్రిలో సూపరిండెంట్ శ్రీకాంత్, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి, పోలీస్ స్టేషన్ లో సీఐ మల్లేష్, హై స్కూల్లో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సదయ్య, కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ సుమలత, కాకతీయ హైస్కూల్లో కరస్పాండెంట్ ఎండి రాజ్ మహమ్మద్, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం మంజుల, కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి, అల్లం రవీందర్, బుర్ర వెంకటేష్ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు యుగేందర్, నాయి బ్రాహ్మణ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు తూముల సంజీవ్, ఏబీవీపీ మండల అధ్యక్షుడు అభిజ్ఞ, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, నైన్ పాక ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాము కుంట్ల తిరుపతయ్య లు జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

## ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా జెండా పండుగ

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 15 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఉద్యమించి అసువులు బాసిన ప్రతి ఒక్కరిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశం వ్యవసాయ, పారిశ్రామిక, శాస్త్ర సాంకేతిక రంగాలు ఎంతో పురోభివృద్ధి సాధించిందన్నారు. కళాశాలలో అభివృద్ధి కార్యక్రమాలు, అకాడమిక్ పరంగా, ఎన్సిసి ఎన్ఎస్ఎస్, సామాజిక సేవారంగాలలో అధ్యాపకులు విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తమ సేవలను అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సహాయక రిజిస్ట్రార్ శ్రీలత, కళాశాల అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

**– బోధనేతర సిబ్బంది జాతీయ జెండా ఆవిష్కరణ..:**

కళాశాల బోధనేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో సంఘం కార్యాలయం ముందు సంఘం ప్రధాన కార్యదర్శి సుశీల్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాజు, అధ్యాపకులు కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా అభివృద్ధి చెందుతోన్న కాకతీయ విశ్వవిద్యాలయం

**- కేయూ వీసీ**

**ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి**

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 15 ప్రభాతవార్త :

"అన్ని రంగాలతోపాటు అకడమిక్ పరంగా కూడా కాకతీయ విశ్వవిద్యాలయం వేగంగా అభివృద్ధి చెందుతోందని అని విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. పరిపాలనా భవన ప్రాంగణంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడెట్ల గౌరవ వందనం స్వీకరించిన ఆయన, జాతీయ నాయకుల చిత్రాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ వేడుకల్లో పాలక మండలి సభ్యులు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. వైస్ చాన్సలర్ మాట్లాడుతూ, "అందుబాటులో ఉన్న మానవ, ఆర్థిక, భౌతిక వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ విశ్వవిద్యాలయాన్ని ముందుకు తీసుకెళ్తున్నాం. ఇది ఎంతో మంది ఆశయ సాధన కేంద్రమైంది. తెలంగాణ ఉద్యమంలో విశ్వవిద్యాలయం



ప్రధాన పాత్ర పోషించింది" అని అన్నారు. ఇటీవల విజయవంతంగా నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్-2025 23వ స్నాతకోత్సవం విశ్వవిద్యాలయ నిర్వహణ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రూసా నిధులతో జాతీయస్థాయి పరిశోధనలకు వసతులు ఏర్పడుతున్నాయని చెప్పారు. ఆచార్య ఎన్. ప్రసాద్, ఆచార్య ఎం.ఇస్తారి నేతృత్వంలో పరిశోధనల ద్వారా పేటెంట్లు నమోదైనట్లు తెలిపారు. ఫార్మసీ కళాశాలకు హెచ్‌ఎంటీవీ అవార్డు లభించిందని, ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ టి.రాధిక, ఆచార్య పి.మల్లారెడ్డి, ఆచార్య పి.శ్రీనివాస్ రావు, ఆచార్య సి.జె. శ్రీలత, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం లాంటి అధ్యాపకులు ప్రతిష్టాత్మక అవార్డులను పొందారని గుర్తు చేశారు. కామర్స్ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని మాచెర్ల కృష్ణవేణి 10వ ఆసియన్ టైక్వాండో చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సాధించిందని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ కృతిక ఉత్తమ వాలంటీర్‌గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గుర్తింపు పొందిందని చెప్పారు. అలాగే, విశ్వవిద్యాలయ ఎన్‌సీసీ క్యాడెట్ బి. ప్రశాంత్ రిపబ్లిక్ డే పరేడ్‌కు ఎంపిక కావడం విశేషం అని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ కాలేజీలో, ఇతర విభాగాలలో ప్రాంగణ నియామకాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయం గోల్డెన్ జూబిలీలోకి అడుగుపెడుతుండగా, త్వరలో తెలంగాణ సైన్స్ కాంగ్రెస్‌ను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు ఆచార్య బి.సురేష్ లాల్, డాక్టర్ బి.రమ, డాక్టర్ సుదర్శన్, డాక్టర్ చిర్రరాజు, డాక్టర్ సుకుమారి, డీన్‌లు, ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, బోధనేతర ఉద్యోగులు, విశ్రాంత అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా బోధన, బోధనేతర, విశ్రాంత ఉద్యోగుల మధ్య నిర్వహించిన క్రీడాపోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా, ఆగస్టు, సెప్టెంబర్ నుండి విద్యార్థులు ఉద్యోగులకోసం ఫేస్ రికగ్నిషన్ హాజరు వ్యవస్థ అమలు చేయనున్నట్లు వైస్ చాన్సలర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంబంధాల అధికారి డాక్టర్ పృథ్వీరాజు వల్లాల సంయోజకులుగా వ్యవహరించారు.

## వివేకానంద రీసెర్చ్ స్కాలర్స్ హాస్టల్‌లో జెండావిష్కరణ

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 15 ప్రభాతవార్త :



79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివేకానంద రీసెర్చ్ స్కాలర్స్ హాస్టల్ ప్రాంగణంలో కుప్ప అధ్యక్షులు నిమ్మనగొట్టి రాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి యువత నాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని నవభారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా దేశ అభివృద్ధికి ప్రతియువ పరిశోధకుడు తోడ్పాటు అందించాలి. ముఖ్యంగా నూతన పరిశోధనలో భాగమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి సాంకేతిక రంగాల్లో పరిశోధకులకు ఉచితంగా ఆర్థిక వసతులు, కంప్యూటర్ పరికరాలు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కుర్సా అధ్యక్షులు డా.హుస్సేన్, సుమన్, సతీష్ చంద్ర, విష్ణువర్ధన్, శ్రీకాంత్, జానకి రాములు, గౌతమ్, సోమరాజు, తిరుపతి, గంట అశోక్, మారుతి, కేర్టేకర్ వేణు,తదితరులు పాల్గొన్నారు.

## 57వ డివిజన్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త సుబేదారి: ఆగస్టు 15

హనుమకొండ గాంధీ నగర్ లో 57వ డివిజన్ 79వ స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు రాజిరెడ్డి వినూత్నంగా చిన్న పిల్లలకు పెన్నులు, పెన్సిళ్లను కాలనీ వాసులతో కలిసి అందజేశారు.అనంతరం రాజు రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్రం కోసం పోరాడిన ఎంతోమంది ధైర్యవంతుల కారణంగానే మనం ఈనాడు స్వేచ్ఛగా ఉన్నామని భగత్ సింగ్,సుభాష్ చంద్రబోస్ అల్లూరి సీతారామరాజు, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎంత మంది వీరులు జీవితాలను మన దేశ స్వాతంత్రం కోసం అంకితం చేశారని అన్నారు. ప్రధాన కార్యదర్శి సట్ల సత్తయ్య, ఉపాధ్యక్షులు కమలాకర్ రావు,వీరేందర్, నారాయణరెడ్డి, వెంకటరమణ,విద్యార్థులు ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రవికిరణ్ గౌడ్

### జిల్లా ఉపాధ్యక్షురాలుగా కోడెపాక స్వరూప

### శాలువాతో సత్కరించిన పార్టీ మండల నాయకులు

శాయంపేట, ఆగస్ట్ 15,(ప్రభాతవార్త)



శాయంపేట మండల కేంద్రానికి చెందిన కోడెపాక స్వరూప మాందారిపేట గ్రామానికి చెందిన తాటికొండ రవికిరణ్ గౌడ్,భారత జనతా పార్టీబిజెపి లో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తూ ఇటీవల జరిగిన భూపాలపల్లి జిల్లా నూతన కమిటీలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ నాయకులు రవి కిరణ్ గౌడ్, స్వరూప కు పుష్పగుచ్ఛం అందించి టపాసుల మోతలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం ఒకే జెండా ఒకే ఎజెండాతో పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాయరాకుల మొగిలి, మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ రాకేష్ రెడ్డి, దేవేందర్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగంలో భాగమే

హసన్ పర్తి, ఆగస్టు 15, ప్రభాతవార్త.

హసన్‌పర్తి అంబేద్కర్ కాలనీ వాస్తవ్యులు మేకల రవీందర్ వరంగల్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో గత 30 సంవత్సరాలుగా కోశాధికారిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి విశ్రాంత ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా హసన్ పర్తి మేకల వారి వంశ వేదిక ఆధ్వర్యంలో ఉద్యోగ విరమణ అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ 66 వ డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ పాల్గొని మేకల రవీందర్ ను అభినందించి శాలువాతో సత్కారం చేశాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో నిబద్ధతతో 30 ఏళ్ల పాటు లక్షల మందికి సేవ చేసిన రవీందర్ నిజంగా అభినందనీయుడని కొనియాడుతూ పదవీ విరమణ అనంతరం ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఆయన కోరాడు. అనంతరం మేకల వారి వంశ వేదిక అధ్యక్షుడు మేకల యుగేందర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బోడ యుగంధర్, మేకల రాజేందర్, బొక్క కుమార్, మేకల రమేష్, మేకల హరి శంకర్, నగరపుర ప్రముఖులు నాయకులు పాల్గొని అభినందనలు తెలియజేసారు.